ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. ఈ ఏడాది వరి సాగుకు దూరంగా ఉండాలి

- తాగునీరు, పశువుల అవసరాలకే తాలిపేరు ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం



భద్రాచలం 7/11/26 వుదయం ప్రతినిధి:

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, తాలిపేరు ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత ప్రతినిధులు సూచించారు. ఈ ఏడాది తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, ప్రజల తాగునీటి అవసరాలు, పశువుల తాగునీటి అవసరాలు, పశుగ్రాసం సాగుకు మాత్రమే ప్రాజెక్టు నీటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. ఇప్పటికే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను ముందస్తు ప్రణాళికతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా తాలిపేరు ప్రాజెక్టు నీటి నిల్వలు భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు, పశుసంపదకు ఎంతగానో ఉపయోగపడేలా జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు.

తాలిపేరు ప్రాజెక్టు నీరు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో విలువైన వనరుగా ఉందని, భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా, పశువుల సంరక్షణకు ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత నీటి నిల్వలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విషయాలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, నీటి లభ్యతపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, నీటి కొరత కారణంగా పంటలు నష్టపోయే పరిస్థితులు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో జానీ, చర్ల తిరుపతి, భాగ్యరాజు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేలో వేగం పెంచాలి.. పారదర్శకత పాటించాలి!

రాఘవపురంలో సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7 (వుదయం ప్రతినిధి)

సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో చేపడుతున్న భూ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే పనుల పురోగతిని, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రక్రియను సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహిస్తున్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాఘవపురం గ్రామ పరిధిలో మొత్తం 1,800 ఎకరాల ఒక కుంట విస్తీర్ణంలో భూ రీ సర్వే నిర్వహించాల్సి ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే గ్రామ సరిహద్దులు, గ్రామ కంఠం పరిధి, ప్రభుత్వ భూములు, గ్రామ రహదారులకు సంబంధించిన సర్వే ప్రక్రియను పూర్తి చేసి హద్దులను గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అనంతరం కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భూ రీ సర్వే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, హద్దులను కచ్చితంగా గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ప్రైవేటు భూములు, రహదారుల హద్దుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అందుబాటులో ఉన్న భూ రికార్డుల ఆధారంగా సర్వే చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణ సమయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మిగిలిన సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రతి భూమికి సంబంధించిన స్పష్టమైన హద్దులు, కచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, సర్వేయర్ కిరణ్ కుమార్, సంబంధిత రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



క్రాంతి విద్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు

విద్యార్థులకు పండుగ విశిష్టత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన

భద్రాచలం 7/11/26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం పట్టణంలోని స్థానిక క్రాంతి విద్యాలయంలో శనివారం (07-11-2026) దీపావళి పండుగ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల పూలు, ఆకర్షణీయమైన అలంకరణలు, సంప్రదాయ దీపాలతో అందంగా ముస్తాబు చేయడంతో పాఠశాలలో పండుగ శోభ సంతరించుకుంది. విద్యార్థులు వివిధ రకాల సంప్రదాయ దుస్తులు ధరించి ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారుల సందడి, చిరునవ్వులు, పండుగ సందేశాలతో పాఠశాల ప్రాంగణం ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ దీపావళి అనేది కేవలం దీపాలు వెలిగించుకునే పండుగ మాత్రమే కాదని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో దీపావళికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, తరతరాలుగా మన దేశ ప్రజలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని తెలిపారు. నరకాసురుడిని సంహరించి ప్రజలకు విముక్తి కల్పించిన సత్యభామ ధైర్య సాహసాలు, పరాక్రమం ఈ పండుగ ద్వారా మనకు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. చెడును ఎదిరించి మంచిని కాపాడాలనే గొప్ప సందేశాన్ని దీపావళి పండుగ ప్రతి ఒక్కరికీ అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించారు. పండుగలను కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవడంతో పాటు వాటి వెనుక ఉన్న అంతర్లీన సందేశాలను కూడా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తిగా వేడుకల్లో పాల్గొని పండుగ విశిష్టతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమశిల్ప, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు, తల్లిదండ్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు నిండాలని ఆకాంక్షించింది.

సూర్యాపేటలో భారీ గంజాయి పట్టివేత

1500 గ్రాములు స్వాధీనం, నలుగురు అరెస్ట్

సూర్యాపేట, నవంబర్ 07, వుదయం ప్రతినిధి



సూర్యాపేట పట్టణంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. పట్టణంలోని చివ్వెంల రోడ్డులోని అమ్మ గార్డెన్ సమీపంలో 1,500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు శుక్రవారం సాయంత్రం నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్సై రామచంద్ర గౌడ్ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి ఇద్దరు ప్రధాన నిందితులు పరారయ్యారు. అక్కడికి గంజాయి కోసం వచ్చిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, పరారీలో ఉన్న బొంత అవినాష్, సోమపంగు నాని వర్దన్ లు ఒడిశా సరిహద్దు నుంచి గంజాయి తీసుకురాగా, అరెస్టయిన నలుగురు డబ్బులు సమకూర్చి కొనుగోలు చేసి, కొంత వాడుకుని మిగతాది అమ్మాలని ప్లాన్ చేసినట్లు తేలింది.

అరెస్టయిన వారు:

రూపాని సందీప్ (20), జె.జె. నగర్

బొడ్డు భరత్ (21), అన్నదురై నగర్

పులుసు సాయి విశాల్ గౌడ్, వినాయక నగర్

శీలం శ్రీకాంత్ లింగయ్య (24), వెంకటేశ్వర కాలనీ

పరారీలో ఉన్నవారు: బొంత అవినాష్, సోమపంగు నాని వర్దన్

వీరిపై ఎన్డిపిసి చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్ స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. గంజాయికి యువత దూరంగా ఉండాలని, అక్రమ రవాణా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై రామచంద్ర గౌడ్, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీరాములు, వీరయ్య, అజ్గర్ అలీ, రామనర్సయ్య, కానిస్టేబుళ్లు కొండా రమేష్, నవీన్ లను ఉన్నతాధికారులు అభినందించారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న డాక్టర్ గడల శ్రీనివాసరావు

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి



ఖమ్మం—వరంగల్—నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గడల శ్రీనివాసరావు గారు, ఆలేరు మరియు భువనగిరి నియోజకవర్గాల POC సభ్యులు మామిడాల రమేష్‌గారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో డాక్టర్ గడల శ్రీనివాసరావు గారికి ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మామిడాల రమేష్ గారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి చిత్రపటాన్ని డాక్టర్ గడల శ్రీనివాసరావు గారికి ఆత్మీయంగా అందజేశారు. దర్శనానంతరం డాక్టర్ గడల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, భక్తి, ధర్మం, సేవ, మానవత్వం అనేవి ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైన విలువలని, ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతతో పాటు మంచి మార్గంలో నడిచే శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, సమాజంలో శాంతి, సామరస్యం, ధర్మం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగేందుకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మిరియాల రామకృష్ణ గారు, రాష్ట్ర నాయకులు మరియు ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ రాము యాదవ్ గారు, ఆలేరు మరియు భువనగిరి నియోజకవర్గాల POC సభ్యులు మామిడాల రమేష్, ఉట్కూరి సంతోష్ గౌడ్, కలకోట ప్రశాంత్, బెల్లంకొండ నరేష్, బీసుకుంట్ల జంగీర్, ఆరే రాజేష్ గౌడ్, పల్లపు మహేష్, చౌడబోయిన రాజు, జూకంటి రాజేష్, దుర్గేష్, పిడుగు శ్రీశైలం, రాజిరెడ్డి, తుంకర శశిధర్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుపాను వల్ల పంటలు కోల్పోయిన రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 7



ఖమ్మం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఉమ్మడి జిల్లాకు చేసిన మేలేమిటో,ఒరగబెట్టిందేమిటో వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక,తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ,విపత్తుల నివారణ శాఖల మంత్రులుగా ఉండి ఉమ్మడి జిల్లా అభివృద్ధిని,ప్రజా సంక్షేమాన్ని ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదన్నారు.ఎంపీ రవిచంద్ర శనివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నాయకులు బమ్మెర రాంమూర్తి, బెల్లం వేణు, సుబ్బారావు తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ప్రతి చిన్న పనికి హెలికాప్టర్ వేసుకువచ్చి హడావుడి చేసే మంత్రులు ఉమ్మడి జిల్లా అభివృద్ధిని మాత్రం పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్ 3లక్షల కోట్లు కాగా,అందులో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు చేయించిన కేటాయింపులెన్నో,ఎన్ని నిధులు తీసుకొచ్చారో, చేసిన ఖర్చెంతో, జరిగిన పనులెన్నో వివరిస్తూ వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల ముందు ఉంచాలని మంత్రులను డిమాండ్ చేశారు.మురసు తుపాను కారణంగా ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో వరి,మిర్చి,పత్తి,ఉద్యానవన పంటలు కోల్పోయి రైతన్నలు పుట్టెడు దుఃఖంతో ఉన్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ జిల్లాలో 50వేల ఎకరాలకు పైగా పంటల నష్టం జరిగిందని, వెంటనే సమగ్ర సర్వే చేయించి రైతులకు సరిపడు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన 3 ప్రధానమైన శాఖలు కూడా ఈ మంత్రులు వద్దనే ఉన్నాయన్నారు.అయినా కూడా వీరు శ్రద్ధ చూపకుండా తాత్సారం చేస్తుండడం శోచనీయమన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలో వరదల వల్ల పంటలు కోల్పోయిన రైతులను పరామర్శించి వెంటనే నష్ట పరిహారం అందజేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.ఓ పక్క ఎల్ నినో కారణంగా కరువుతో అల్లాడుతున్న రాష్ట్రం,తుపాను వల్ల పంటలు కోల్పోయిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకుండా 3 మంత్రులు,అధికార యంత్రాంగంతో కలిసి కొడంగల్ నియోజకవర్గానికే పరిమితం కావడం విచారకరమన్నారు.గతంలో వచ్చిన వరదల్లో కొట్టుకుపోయిన పెద్దవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులు పూర్తి కాకపోవడంతో నిన్నటి తుపాను వల్ల పూర్తిగా దెబ్బతిన్నదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీమా సౌకర్యం ఉన్నా, లేకపోయినా పంటలు కోల్పోయిన రైతులందరికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని,పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులను మరింత వేగవంతం చేయాలని, రోడ్లు,కల్వర్టులను వెంటనే బాగు చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బేతుపల్లి చెరువు అలుగులో కొట్టుకుపోయిన వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని ఎంపీ వద్దిరాజు అభినందించారు.

ఖమ్మం జిల్లా టీఎన్జీవో జేఏసీ నాయకులను కలిసిన సాంస్కృతిక సారధి ఖమ్మం జిల్లా కమిటీ

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 7



తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎంప్లాయిస్ అసోసియేషన్ ను చేర్పించుటకై ఖమ్మం జిల్లాTSS అధ్యక్షులు పాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముత్యం, వారి ఆధ్వర్యంలో JAC ఛైర్మన్ TNGO జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు గారిని JAC లో చేర్పించుట కొరకై మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది ఇట్టి విషయంపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాలికి బలపం కట్టుకొని, తెలంగాణ ఆకాంక్షను ప్రతి పల్లె పల్లెకి తమ కళారూపాల ద్వారా తీసుకెళ్లి చైతన్య పరిచిన ఉద్యమ కళాకారులు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న కళాకారులు మీరు కావున టీఎన్జీవోస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా జేఏసీలో కలుపుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ జిల్లా కమిటీ సలహాదారులు మిమిక్రీ సుధాకర్ రావు , ఉపాధ్యక్షులు పరకాల అజయ్, సహాయ కార్యదర్శి నకిరి కంటి వెంకట్, కోశాధికారి చాపలమడుగు కోటేశ్వరరావు, టీఎన్జీవో నాయకులు జైపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ , శ్రీకాంత్, బుర్రి వెంకటేశ్వర్లు,తదితర నాయకులు తో పాటు, టిఎస్ఎస్ కళాకారులు కాలకట్ట జాన్, వెంగళ కుమారి, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, పమ్మి రవి,తదితరులు కలవడం జరిగింది.

తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి!

విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా వేడుకలు

కల్లూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి)



కల్లూరులోని తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలు వెలిగిస్తూ, బాణాసంచా కాల్చుతూ ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా దీపాల వెలుగులు, విద్యార్థుల కేరింతలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, చీకటిని తొలగించి వెలుగులు నింపే పవిత్రమైన పండుగ అని వివరించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలని, విద్యార్థులందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందాన్ని, ఐక్యతా భావాన్ని మరింత పెంపొందించాయి.

భద్రాచలం డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

భద్రాచలం 07 నవంబర్ 26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలందరికీ, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య, సుఖసంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలకు హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అనేది చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగ అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, అభివృద్ధి, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో పాటు మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంతా ఆనందంగా దీపావళి జరుపుకోవాలి

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అధికారులతో కలిసి మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పోస్టర్‌ను విడుదల చేశారు రాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తమకు సొంతింటిని అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని పేదప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు, ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం 07 నవంబర్ 26 వుదయం ప్రతినిధి



పండుగలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపుతాయని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. జాతి, మత, కుల, వర్గ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే విశిష్టమైన పండుగ దీపావళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన కుటుంబాలతో పాటు ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

వేంసూరు మండల శాఖ అధ్యక్షులు గా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గా ఈశ్వరా చారి

సత్తుపల్లి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి)



శుక్రవారం జరిగిన TSUTF వేంసూరు మండల శాఖ 13 వ మహాసభలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యం ఎన్నికల అధికారిగా, పర్యవేక్షకులుగా పారుపల్లి నాగేశ్వరరావు, నిర్మలకుమారి, ఉమామహేశ్వర రెడ్డి, వి. వి రామారావు వ్యవహరించారు. అధ్యక్షులు గా గుత్తా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బౌరోజు ఈశ్వరాచారి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస రెడ్డి, సత్యవతి లు, కోశాదికారిగా sd. యకూబ్ అలీ కార్యదర్శిలుగా దీన్ దయాల్, రాఘవులు, భాస్కర రావు, రామశేషు, కిషోరి, సత్యవాణి, ఆడిటర్ గా CH. రాధాకృష్ణ, VOTT పత్రిక కన్వీనర్ గా N. మారేశ్వర రావు, జిల్లా మహాసభల ప్రతినిధులుగా రమేష్, హసీనాబేగం, వీరాంజనేయ, ప్రసన్నకుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తామని, సంఘం ఎదుగుదలకు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతిజ్ఞ చేశారు.

పెన్షన్, జీపీఎఫ్ పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న అదాలత్-కమ్- వర్క్‌షాప్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పెన్షనర్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అవకాశం
- సంబంధిత శాఖల అధికారులు, డీడీఓలు అవసరమైన రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలి

ఖమ్మం వుదయం బ్యూరో, నవంబర్- 07:



పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్), అకౌంట్స్ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13వ తేదీన (శుక్రవారం) కలెక్టరేట్ (ఐడీఓసీ)లో పెన్షన్-జీపీఎఫ్ అదాలత్- కమ్-వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు ప్రారంభ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్, జీపీఎఫ్ కేసుల పరిష్కారం, పెన్షనర్ల సమస్యల పరిశీలన, ఉద్యోగులకు పెన్షన్ ప్రతిపాదనలను సకాలంలో సమర్పించే విధానంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఏసీ బిల్లులు, పెండింగ్ వోచర్లు, ట్రెజరీ తనిఖీ అభ్యంతరాలు, చెల్లించిన చెక్కులకు సంబంధించిన వివరాలు, జీపీఎఫ్ పెండింగ్ అంశాలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, శాఖాధిపతులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు), జిల్లా ట్రెజరీ అధికారులు, సబ్ ట్రెజరీ అధికారులు తమ సంబంధిత సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ ఫైళ్లు, సర్వీస్ బుక్కులు, జీపీఎఫ్ తుది చెల్లింపు దరఖాస్తులు, సమర్పించాల్సిన వోచర్లు, పెండింగ్ ఏసీ బిల్లుల క్లియరెన్స్ వివరాలు, ట్రెజరీ తనిఖీ అభ్యంతరాలకు సంబంధించిన అనుసరణ నివేదికలు తదితర అవసరమైన రికార్డులన్నింటినీ వెంట తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. తద్వారా సాధ్యమైనంత వరకు సమస్యలను కార్యక్రమంలోనే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పెన్షనర్లకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు (పీపీఓలు), జీపీఎఫ్ చందాదారులకు జీపీఎఫ్ ఆథరైజేషన్ లేఖలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట , నవంబర్ 07 వుదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ తెలిపారు. శనివారం తన రాష్ట్ర కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి అనేది చీకటిపై వెలుగు సాధించిన విజయానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ వెలుగుల పండుగ ప్రజల జీవితాల్లో సుఖం, సంతోషం, శాంతి, సిరిసంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖంగా, ఆరోగ్యంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని, చీకటిని తొలగించి వెలుగును నింపే ఈ పవిత్ర పండుగ రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సమృద్ధిని ప్రసాదించాలని కోరారు. ప్రజలు ఇంటింటా వెలుగులు నింపుకుంటూ ప్రేమ, స్నేహ, సౌభ్రాతృత్వంతో జీవించాలని, భేదభావం లేకుండా అందరినీ కలుపుకుని పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగను సురక్షితంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, బానోతు జానీ నాయక్ , కొత్తపల్లి వెంకన్న, అంజయ్య గౌడ్, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేష్, రాపర్తి జానయ్య గౌడ్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అధికారులు సకాలంలో హాజరు కావాలి

- గిరిజనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి
- ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

భద్రాచలం 07 నవంబర్ 26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 09వ తేదీ సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తెలిపారు. ఈ మేరకు శనివారం వారు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి నిబంధనల ప్రకారం పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు సంబంధించి ఐటీడీఏ పరిధిలోని అన్ని యూనిట్ అధికారులు, వివిధ శాఖల డివిజన్ అధికారులు ఎటువంటి ఆలస్యం లేకుండా ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో, అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. తమ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమగ్ర సమాచారంతో పాటు అవసరమైన రికార్డులు, వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఫిర్యాదులు అందజేసే సమయంలో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాల ప్రతులను జతచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ పాలనను మరింత చేరువ చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడం, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అధికారులు పూర్తి సంసిద్ధతతో హాజరుకావాలని ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తమ సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

వాసన్ ఐ కేర్ – ఏఎస్జీ ఆధ్వర్యంలో 'సురక్షిత కళ్లు - సురక్షిత దీపావళి' కార్యక్రమం

- బాణసంచా ప్రమాదాల్లో చిన్నారుల కంటి చూపుకు భరోసా!
- 15 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత కంటి వైద్య సేవలు అవసరమైతే శస్త్రచికిత్స కూడా ఉచితం డా. శివరాం

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్7



వాసన్ ఐ కేర్ ఖమ్మం బ్రాంచ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ శివరాం మాట్లాడుతూ, దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు ప్రమాదవశాత్తు కంటి గాయాలకు గురయ్యే చిన్నారులకు అండగా నిలిచేందుకు వాసన్ ఐ కేర్ (ASG) సంస్థ ప్రత్యేక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సురక్షిత కళ్లు – సురక్షిత దీపావళి (Safe Eyes, Safe Deepavali)' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. బాణసంచా కారణంగా కంటి గాయాలకు గురైన చిన్నారులకు సంస్థ చేపట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పానిబిలిటీ (CSR) కార్యక్రమం ద్వారా ప్రథమ చికిత్స, అత్యవసర కంటి వైద్యం, ఫార్మసీ సేవలతో పాటు అవసరమైన సందర్భాల్లో శస్త్ర చికిత్సలను సైతం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ సేవలు 2026 నవంబర్ 4 నుంచి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 95కు పైగా నగరాల్లోని 200కు పైగా వాసన్ ఐ కేర్, ASG ఐ హాస్పిటల్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

గత ఏడాది దీపావళి సందర్భంగా బాణసంచా ప్రమాదాల్లో కంటి గాయాలకు గురైన 500 మందికి పైగా చిన్నారులకు వాసన్, ASG కేంద్రాల్లో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. బాణసంచా కాల్చేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పిల్లల కంటి చూపుపై జీవితాంతం ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా కార్నియా, కంటిలోని ఇతర భాగాలకు గాయాలయ్యే అవకాశం ఉందని, ప్రమాదం జరిగిన వెంటనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తప్పనిసరిగా దగ్గరుండి పర్యవేక్షించాలని, రక్షణ కళ్లద్దాలు ధరించేలా చూడాలని కోరారు. వెలగని బాణ సంచాను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని, గాయపడిన కంటిని రుద్దడం లేదా ఒత్తడం చేయకూడదని సూచించారు. కంటికి గాయమైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కంటికి గాయం అయినప్పుడు బాధితులను ప్రశాంతంగా ఉంచాలని, కంటిని రుద్దడం, ఒత్తడం, బలంగా నీటితో కడగడం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుంటే దానిని తొలగించేందుకు ప్రయత్నించకూడదని, కాటుక, ఆయింట్‌మెంట్లు, ఇంటి చిట్కాలు ఉపయోగించకూడదని తెలిపారు. కంటిపై ఒత్తిడి పడకుండా తేలికగా కప్పి, వెంటనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు.

ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్: 1800 5713 333.

బాణసంచా ప్రమాదాల్లో కంటి గాయాలకు గురైన చిన్నారులకు సమీపంలోని కార్యక్రమంలో పాల్గొనే వాసన్ ఐ కేర్ కేంద్రంలో వైద్య సేవలు పొందేందుకు ఈ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. సకాలంలో వైద్య చికిత్స అందిస్తే కంటి చూపును కాపాడుకునే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా దీపావళి జరుపుకోవాలని డాక్టర్ శివరాం కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషన్, డాక్టర్ సృజన్ మరియు ఖమ్మం వాసన్ ఐ కేర్ స్టాఫ్ పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు నిదర్శనం.. నిస్వార్థ సేవకు ఘనమైన వందనం

- విపత్తుల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు ఘన సన్మానం
- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో సిబ్బంది సేవలు ఎంతో ప్రశంసనీయం
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

భద్రాచలం 07 నవంబర్ 26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం ప్రాంతంలో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గోదావరి నదికి భారీగా వరదలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, ఆకస్మికంగా వరద ఉధృతి పెరిగే పరిస్థితులు కూడా ఎదురవుతుంటాయని, ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వారియర్స్ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. విపత్తులు సంభవించిన సమయంలో తమ వ్యక్తిగత ఇబ్బందులను సైతం పక్కనపెట్టి, ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలుస్తూ విధులు నిర్వహించిన సిబ్బంది నిజమైన సేవాభావానికి, ధైర్యసాహసాలకు ప్రతీకలని ఆమె కొనియాడారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో గోదావరి వరదలు, భారీ వర్షాలు, శ్రీరామనవమి ఉత్సవాలు, ముక్కోటి ఏకాదశి, గణేశ్ నిమజ్జనం, దుర్గామాత విగ్రహాల నిమజ్జనం వంటి ప్రధాన కార్యక్రమాలు, విపత్తు సహాయక చర్యల సమయంలో విశేష సేవలందించిన ఫ్రంట్‌లైన్ సిబ్బందిని సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. భద్రాచలం వంటి వరద ప్రభావిత ప్రాంతంలో ఎప్పుడు ఏ విధమైన అత్యవసర పరిస్థితి ఎదురవుతుందో ముందుగా అంచనా వేయడం కష్టమని, అలాంటి సందర్భాల్లో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగిన సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడం, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా చూడటం, అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టడం, వరద బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడం వంటి కార్యక్రమాల్లో సిబ్బంది ఎంతో చురుకుగా పాల్గొన్నారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానం పొందిన వారిలో ఈతగాళ్లు కుమ్మర సత్యనారాయణ, కారుకు ప్రసాద్, పారిశుద్య కార్మికులు మరియు గ్రామపంచాయతీ భద్రాచలానికి చెందిన శ్రీమతి సుదాల కౌసల్య, శ్రీమతి సామంతుల పుష్ప, ఏఎంసీ కాలనీ సబ్ సెంటర్‌కు చెందిన ఆశా వర్కర్ శ్రీమతి గొర్రెముచ్చు రమాదేవి, హోంగార్డు పానుగంటి రమేష్ ఉన్నారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని కూడా వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసించారు. వీరందరికీ సబ్ కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేసి, భవిష్యత్తులోనూ ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని అభినందించారు. అనంతరం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ విపత్తులు అనేవి ఎప్పుడు, ఏ రూపంలో ఎదురవుతాయో ఎవరూ ముందుగా చెప్పలేరని, అలాంటి సమయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలకు సేవలందించడం గొప్ప విషయమని అన్నారు. ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రజలు నదిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.



ప్రతి శాఖకు చెందిన సిబ్బంది పరస్పర సహకారంతో బాధ్యతలు నిర్వహిస్తే గోదావరి వరదల సమయంలో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా సాధ్యమైనంత వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజల కష్టసమయాల్లో ముందుండి సేవలందించే ఇలాంటి నిస్వార్థ సేవకులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింతమంది ఉద్యోగుల్లో సేవాభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ పట్ల ఆసక్తి పెరుగుతుందని సబ్ కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండటంతో పాటు అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల రక్షణ కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి పనిచేసిన సిబ్బందికి ఈ సన్మానం ఒక చిన్న గుర్తింపు మాత్రమేనని, వారి సేవలు ఎంతో గొప్పవని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఏఓ భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7-ఎ సైడ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

యువత క్రీడల్లో రాణించి భద్రాచలం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలి – ఎమ్మెల్యే ఆకాంక్ష

భద్రాచలం, 7/11/26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7–ఎ సైడ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకొని, టోర్నమెంట్‌లో పాల్గొంటున్న వివిధ జట్ల ఆటగాళ్లతో ముచ్చటించారు. క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, పోటీల్లో పాల్గొంటున్న ప్రతి జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఫుట్‌బాల్ వంటి జట్టు క్రీడలు కేవలం శారీరక వ్యాయామానికే పరిమితం కాకుండా ఆటగాళ్లలో సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందిస్తాయని వివరించారు. మైదానంలో గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే మనోధైర్యం అలవడుతుందని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో క్రీడా కార్యక్రమాలు, ఫుట్‌బాల్ వంటి పోటీల నిర్వహణ మరింత విస్తరించాలని, స్థానిక యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. క్రీడాకారులు కష్టపడి సాధన చేస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టు సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన జట్లతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి కూడా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని భద్రాచలం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహణ తీరును పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ నిర్వాహకులు, వివిధ జట్ల క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.



దీపావళి దుకాణాలను తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ తహసిల్దార్ మద్దినేని మురళి

దమ్మపేట నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో దీపావళి దుకాణాలు తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్ ట్రైని తాసిల్దార్ మద్దినేని మురళి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి దుకాణాల దారులకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచన.దుకాణాల సమీపంలో ఎలాంటి మందు గుండు సామాగ్రి పేల్చరాదని హెచ్చరిక. చేశారు అదేవిధంగా దుకాణాల వద్ద తప్పనిసరిగా ఇసుక , నీరు , ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచన. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై రాజేష్, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట దేవస్థానంలో నిర్వహించ కార్తికోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి

యాదగిరిగుట్ట దేవస్థానం కార్తికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ మరియు ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రులను ఆహ్వానం పలికిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్. శనివారం హైదరాబాద్ లోని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఆలయ దేవస్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వహించే కార్తీకోత్సవాల పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి,ఎస్సీ, ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ఆలయ దేవస్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వహించే కార్తీకోత్సవాల పోస్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 20, 21, 22 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్తీకోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా కార్తీకోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్లను కలిసి కార్తీకోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఉత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు



ఆసుపత్రి సేవలు, వైద్య విభాగాల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన

మునగాల, నవంబర్ 7 (వుదయం):

పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవం ద్వారా విద్యార్థులకు వృత్తి విద్యపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల మునగాలకు చెందిన విద్యార్థులు శనివారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. వృత్తి విద్య–ఆరోగ్య సంరక్షణ విభాగంలో భాగంగా నిర్వహించిన పారిశ్రామిక క్షేత్ర పర్యటనలో విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వివిధ వైద్య విభాగాల పనితీరు, అత్యవసర చికిత్సా విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలు, వైద్య సిబ్బంది బాధ్యతలు, ఆరోగ్య సంరక్షణలో అనుసరించే విధానాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా శిక్షణ ఉపాధ్యాయురాలు విజయదుర్గ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు ప్రత్యక్ష శిక్షణ ఎంతో అవసరమని అన్నారు. ఆరోగ్య సంరక్షణ విభాగంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవం కల్పించేందుకే ఈ పర్యటన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవతా విలువలతో కూడిన గొప్ప సేవ అని విద్యార్థులకు వివరించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన వృత్తి విద్యను అందిస్తూ, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరబాబు, ఇన్‌చార్జి రామకృష్ణ, ఉపాధ్యాయులు ఎస్.కె. జాకీర్, ఎస్.కె. షరీఫ్, రేణుక, విద్యార్థులు, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 7

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు నూతన వధూవరులు అష్రఫ్–మహ్మద్ రఫీలను ఆశీర్వదించారు.సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ భాషా కూతురు అష్రఫ్ –మహ్మద్ రఫీ ల వివాహం అనంతరం జరిగిన విందు ఖమ్మం మామిళ్లగూడెంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో శనివారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా రవిచంద్ర, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు,వెంకట నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేసి, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

బాంబులతో చెలగాటం.. ప్రజల ప్రాణాలు గాల్లోకి!

- కల్లూరులో క్రాకర్స్ దుకాణాలదే ఇష్టారాజ్యం.. నిబంధనలకు తిలోదకాలు!
- జీఎస్టీకి ఏగనామం.. అగ్నిమాపక భద్రత గాలికి!
- అనుమతులు ఉన్నాయా? లేవా? అధికారులకే తెలియాలి!
- కోట్ల రూపాయల వ్యాపారానికి పర్యవేక్షణ ఏదీ?



కల్లూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి)

దీపావళి పండుగ వేళ కల్లూరు పట్టణంలో క్రాకర్స్ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందా? ప్రభుత్వ నిబంధనలు అమలవుతున్నాయా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. బాణసంచా విక్రయాల పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అంచనాలు వినిపిస్తుండగా, భద్రతా ప్రమాణాలు, అనుమతులు, పన్నుల చెల్లింపులపై మాత్రం అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బాంబుల వ్యాపారమా.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

క్రాకర్స్ దుకాణాల్లో తప్పనిసరిగా ఉండాల్సిన అగ్నిమాపక పరికరాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యాలు, ఇతర రక్షణ ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎలాంటి ప్రమాద నివారణ ఏర్పాట్లు కనిపించకుండా బాణసంచా విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి నిప్పురవ్వ పడినా భారీ అగ్నిప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జీఎస్టీ బిల్లులు ఎక్కడ? పన్నుల లెక్కలు ఏమిటి?

లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి విక్రయానికి జీఎస్టీ బిల్లులు జారీ చేస్తున్నారా? ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నారా? అన్న అంశాలపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. బిల్లులు లేకుండా విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానాలపైనా స్పష్టత ఇవ్వాలి.

అనుమతులు ఎవరిచ్చారు? పర్యవేక్షణ ఎక్కడ?

బాణసంచా విక్రయాలకు అవసరమైన లైసెన్సులు, సంబంధిత శాఖల అనుమతులు లేకుండా వ్యాపారం సాగుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎన్ని దుకాణాలకు అనుమతులు ఇచ్చారు? వాటి నిర్వహణపై ఎవరు పర్యవేక్షిస్తున్నారు? లక్షలాది రూపాయల పెట్టుబడితో సాగుతున్న ఈ వ్యాపారానికి భద్రతా తనిఖీలు నిర్వహించారా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

పండుగ అయిపోయాక తనిఖీలా? ప్రమాదం జరిగాక స్పందిస్తారా?

పండుగ ముగిసిన తర్వాత అధికారులు తనిఖీల పేరుతో హడావుడి చేయడం కంటే, ప్రమాదం జరగకముందే అప్రమత్తం కావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి కల్లూరులోని క్రాకర్స్ దుకాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. లైసెన్సులు, జీఎస్టీ బిల్లులు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

వ్యాపారుల లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టాలా?

ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొంటారా? లేక ఏదైనా ఘోరం జరిగాకే స్పందిస్తారా? అన్నది కల్లూరు ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న!

పేద విద్యార్థిని ఎంబీబీఎస్ చదువుకు దాస్ సేవా సమితి అండ

కళాశాల ఫీజు రూ.1.35 లక్షలు చెల్లించిన చైర్‌పర్సన్ గాయత్రి గుప్తా

మునగాల, నవంబర్ 7 (వుదయం):



పేదరికం కారణంగా ఎంబీబీఎస్ రెండో సంవత్సరం కళాశాల ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న మునగాల మండల కేంద్రానికి చెందిన లంజపల్లి సౌజన్యకు హైదరాబాద్‌కు చెందిన దాస్ సేవా సమితి ఆర్థికంగా అండగా నిలిచింది. విద్యార్థిని చదువు కొనసాగించేందుకు సమితి చైర్‌పర్సన్ గాయత్రి గుప్తా రూ.1,35,000 కళాశాల ఫీజును చెల్లించి ఉదారత చాటుకున్నారు. మునగాలకు చెందిన చిల్లంచర్ల ప్రభాకర్ ద్వారా గుండ్లపల్లి (మఠంపల్లి మండలం) మాజీ సర్పంచ్ ఎస్. వెంకటరామిరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు నర్సింగరావు విద్యార్థిని ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ విషయాన్ని దాస్ సేవా సమితి చైర్‌పర్సన్ గాయత్రి గుప్తా దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి విద్యార్థిని కళాశాల ఫీజు రూ.1.35 లక్షలను చెల్లించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సౌజన్య మాట్లాడుతూ తన చదువుకు ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని సహాయం అందించిన దాస్ సేవా సమితి చైర్‌పర్సన్ గాయత్రి గుప్తా, చెన్నూరు నర్సింగరావు, మాజీ సర్పంచ్ ఎస్. వెంకటరామిరెడ్డి, చిల్లంచర్ల ప్రభాకర్‌తో పాటు తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎంబీబీఎస్ చదువు పూర్తయిన అనంతరం తనలాంటి పేద విద్యార్థులకు, నిరుపేద ప్రజలకు తన వంతు సహాయం అందిస్తానని సౌజన్య పేర్కొన్నారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి!

టీజేఏ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బీబీ నగర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంత ఇళ్లు లేక అనేకమంది జర్నలిస్టులు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించి, వారి సొంత ఇంటి కలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ బీబీ నగర్ మండల అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, కార్యదర్శి మంచాల అనిల్, సభ్యులు ఇందిరాల శివాజీ, పాముకుంట్ల ఉషా కిరణ్, బింగి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మీట్య తండా – వసంతాపురం రహదారికి నిధుల మంజూరు

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి గ్రామ ప్రజల తరపున ఘన సన్మానం

అనంతగిరి నవంబర్ 07 వుదయం

మండలంలోని మీట్య తండా గ్రామం నుంచి వసంతాపురం వరకు 1.10 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి రూ.1.30 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మీట్య తండా గ్రామ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుగులోతు బోజ్యా నాయక్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు బాబు నాయక్ లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఖానాపురం నుంచి వెంకట్రాంపురం, పాత గోల్ తండా మీదుగా మీట్య తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. మిగిలిన రహదారి పనులకు కూడా నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

జూనియర్ కళాశాలలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం



- క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు
- డాక్టర్ రామ్మోహన్ నాయక్

మధిర, నవంబర్,7, వుదయం, ప్రతినిధి:

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.శంకర్, డాక్టర్ రామ్మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహన్ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే సరైన వైద్య చికిత్సతో ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు, గుట్కా, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూచించారు. క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి. తౌరియా కృష్ణ, కె. గురవయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 29న చలో హైదరాబాద్

- భద్రాచలంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ
- భారీ సంఖ్యలో తరలిరావాలని నాయకుల పిలుపు



భద్రాచలం 7/11/26 వుదయం ప్రతినిధి:

ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 29వ తేదీన హైదరాబాద్‌లో వేలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కెచ్చేల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం భద్రాచలంలోని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ, ఫాసిస్టు విధానాలను విడనాడాలని, ఎస్ఐఆర్ పేరుతో ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉన్న ఓటర్ల ఓట్లను రద్దు చేసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి రైతులు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కెచ్చేల కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి, శాంతక్క, పిరిదోజ్, రమాదేవి, భాస్కర్, ప్రణయ్, ప్రసాద్, బ్లెస్సీ, హాజర్ తది

మండల ఉద్యోగులకు నీతి ఆయోగ్ ప్రశంసా పత్రాలు

మంత్రి సీతక్క అభినందనలు



గంగారం నవంబర్ 7 (వుదయం) :

ఆరోగ్యం, ఆహారం, వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గంగారం మండల అధికారులకు, ఉద్యోగులకు రాష్ట్ర పంచాయ తీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క ప్రశంసా పత్రాలు శనివారం నాడు అందజేశారు. కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఈ అభి నందన కార్యక్రమం నిర్వహించారు.

సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా 'నీతి ఆయోగ్' కార్యక్రమాలు

గంగారం మండలం 2024 సంవత్సరం నుంచి నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. మండల వ్యాప్తంగా ఆరోగ్యం, పౌష్టికాహారం (న్యూట్రిషన్), వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి రంగాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గంగారాన్ని సమగ్ర అభివృద్ధి వైపు తీసుకెళ్ల డమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగు తున్నాయి.

'సంపూర్ణత అభియాన్'లో చురుకైన పాత్ర

జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలో నిర్వహించిన 'జిల్లా ఆస్పిరే షన్ ప్రోగ్రాం'లోని సంపూర్ణత అభియాన్ కార్య క్రమంలో గంగారం మండల ఉద్యోగులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మంత్రి సీతక్క వారిని ప్రత్యేకంగా అభి నందించి ప్రశంసా పత్రాలను బహూకరిం చారు.

ప్రశంసా పత్రాలు అందుకున్నావారు

ఆరోగ్య శాఖనుండి డాక్టర్ సంగేపు సాయినాథ్, నర్సింగ్ ఆఫీసర్లు కొటెం లక్ష్మి , రాజమణి, ఎంపీహెచ్ఈవోలు నిర్మల, స్వరూప, సమ్మక్క; ఆశా వర్కర్లు సుజాత, నాగమణి, మంజుల, స్వరూప. డీఆర్డీఏ, సీసీ శ్రీరాములు, ఇప్పపువ్వు లడ్డు తయారీదారులు ఈశ్వరమ్మ, సుభద్ర, స్వరూప, పాపక్క, సమ్మక్క, వీవీఏలు రమేష్, సువార్త, అంగన్వా డీ శాఖనుండి సూపర్వైజర్ మంజుల, అంగన్వాడీ టీచర్లు పద్మ, విజయ, నీల, సుశీల, సుమలత, జిల్లా ప్రజా పరిషత్ కృష్ణ, రాంబాబు, నరేష్.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి దేశిరాం, గూడూరు సీడీపీఓ నిలిమా,గంగారం ఎంపీడీవో వైష్ణవి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన పెంచుకుందాం

ముందస్తు పరీక్షలతో ప్రాణాలను కాపాడుకుందాం: డిఎంహెచ్ఓ డా. పెండెం వెంకట రమణ

సూర్యాపేట, నవంబర్ 07 వుదయం ప్రతినిధి

జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకట రమణ, ఎంబిబిఎస్, డి సి హెచ్ ప్రారంభిం చారు. ప్రతి సంవత్సరం నవంబర్ 7వ తేదీన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించినట్లయితే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. పొగాకు వినియోగం, ధూమపానం, మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు కొన్ని రకాల క్యాన్సర్లకు ప్రధాన కారణాలుగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశై లిని అలవర్చుకోవాలని, పొగాకు మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. నోటిలో పుండ్లు దీర్ఘకాలంగా తగ్గకపోవడం, రొమ్ములో గడ్డలు, అసాధారణ రక్తస్రావం, కారణం తెలియని బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించా లని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ముఖ్యంగా నోటి, రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు సంబంధించి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉపయోగించే ఒక మోతాదు హెచ్ పి వి వ్యాక్సిన్ ను 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు వేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు క్యాన్సర్ నివారణ, ముందస్తు



గుర్తింపు, పరీక్షలు మరియు చికిత్సపై అవగా హన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. జి. చంద్ర శేఖర్, వైద్యాధికారులు డా. భవాని, డా. శ్రీనివాస రాజు, డిప్యూటీ డెమో వి. సంజీవ్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై మహిళలు ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలి

మధిర, నవంబర్ 7, వుదయం, ప్రతినిధి:





జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్స వాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు ఆదేశాల మేరకు పీహెచ్‌సీ దెందుకూరు వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 12వ వార్డు గాంధీ బొమ్మ సెంటర్‌లో ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించి వైద్యులను సంప్రదించడం ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చని వివరించారు. ప్లాస్టిక్ వస్తువుల్లో ఆహార పదార్థాలను వినియోగించ కూడదని, మాడిన ఆహార పదార్థాలు తినరా దని, వంటనూనెలను పదేపదే వేడి చేసి ఉప యోగించకూడదని, నిల్వ పచ్చళ్లను అధికంగా తీసుకోకుండా తాజా రోటి పచ్చళ్లను తయారు చేసుకుని తినాలని సూచించారు. ఆరోగ్యకర మైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్య, ఆశా నోడల్ పర్సన్, సీనియర్ ఏఎన్ఎం వంగూరి విజయకుమారి, ఏఎన్ఎం జె. విజయలక్ష్మి , ఆశా కార్యకర్తలు సమీప, రజిని, మార్తమ్మ, లక్ష్మి , కాలనీ పెద్దలు, శిల్పకళాకారుడు కటుకూరి శ్యామారావు, అంగన్‌వాడీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ కార్యాలయంలో పూల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత – మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలి
- రూ.5 వేల విలువైన వివిధ రకాల పూల మొక్కల నాటకం

భద్రాచలం 7/11/26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం పట్టణంలోని స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు పర్యావరణ పరి రక్షణకు తమ వంతు బాధ్యతగా పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి కార్యాలయ ప్రాంగణాన్ని పచ్చదనంతో, అందమైన పూలతో కళకళలాడేలా తీర్చిదిద్దేం దుకు ముందడుగు వేశారు. కార్యాలయ పరి సరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో కార్యాలయ ప్రాంగణంలో నాటిన మొక్కలకు అదనంగా ఈసారి మరిన్ని రకాల పూల మొక్కలను నాటడం విశేషం. ఇందులో మందార, చామంతి, మల్లె, నూరువరహాలు మల్లె, ప్రమోరియా, బోగన్‌విలియా తదితర వివిధ రకాల పూల మొక్కలను నాటారు. సుమారు రూ.5,000 విలువైన మొక్కలను కార్యాలయ ప్రాంగణంలో నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచేందుకు కూడా విశ్రాంత ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా మని తెలిపారు. ఈ సందర్భంగా 20వ వార్డు సభ్యురాలు ఇరప అనసూయ మాట్లాడుతూ కార్యాలయాలు కేవలం విధులు నిర్వహించే ప్రదేశాలుగానే కాకుండా పచ్చదనంతో నిండిన ఆహ్లాదకరమైన వాతావరణానికి నిల యాలుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటడాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావిం చాలని, ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థల ప్రాంగణాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించా లని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ, సంరక్షిస్తూ పెద్దవిగా పెరిగేలా చూడటం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గొల్ల భూపతి రావు మాట్లాడుతూ నేటి కాలంలో పర్యావరణ పరి రక్షణ ఎంతో అవసరమని, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు, మొక్కలు ప్రకృతికి ఎంతో మేలు చేయడమే కాకుండా స్వచ్ఛమైన గాలిని అందిస్తూ మనిషి ఆరోగ్యానికి, జీవనానికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ప్రతి ఇంటి వద్ద, ప్రతి కార్యాలయంలో మొక్కలు నాటే అలవాటును పెంపొందించు కోవాలని, పచ్చదనం పెరిగినప్పుడే ఆరోగ్యక రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. భూషణ్ రావు మాట్లాడుతూ తమ కార్యాలయ ప్రాంగణంలో పూల మొక్కలు నాటే కార్యక్ర మాన్ని నిర్వహించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. విశ్రాంత ఉద్యోగులుగా ఉన్నప్పటికీ సమాజా నికి ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనే ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా కార్యాలయ పరిస రాలు మరింత అందంగా మారడమే కాకుండా అక్కడికి వచ్చే ప్రజలకు కూడా ఆహ్లా దకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కార్యాలయ ప్రాంగణంలో మరిన్ని మొక్కలు నాటి, వాటిని క్రమం తప్పకుండా సంరక్షిస్తూ కార్యాల యాన్ని పచ్చదనంతో నిండిన అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. సహాయ కోశాధికారి మీనాక్షి, ఉప కోశాధికారి సుభద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ కార్యాలయ ప్రాంగణంలో పూల మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో భాగ స్వాములు కావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదా యకమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర కార్యాలయాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. మొక్కలు నాటే కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగా లని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా అందరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీనివాస్ బాబు, ఉషారాణి, సురేష్, గౌరీ, దీపిక, కొండారెడ్డి, రంజాన్ తదితరులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని పిలుపునిచ్చారు. చిన్న ప్రయత్నమే అయినప్ప టికీ సమాజంలో మంచి మార్పుకు దోహదప డుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్ర మాల్లో భాగస్వాములు కావాలని కోరారు.



బాణాసంచా దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

సిగరెట్, బీడీలు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్ఐ జి. నరేష్

చింతకాని: నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):

దీపావళి సందర్భంగా బాణాసంచా దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించా లని చింతకాని ఎస్ఐ జి. నరేష్ సూచించారు. బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలు చోటుచే సుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. దుకాణాల వద్ద ఇసుక, నీటి డ్రమ్ములను అందుబాటులో ఉంచుకోవాలని, అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే నియంత్రించేలా అవ సరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు. దుకాణాల సమీపంలో ఎవరూ సిగరెట్, బీడీలు తాగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాణాసంచా దుకాణాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ని బంధనలకు విరుద్ధంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించినా, భద్రతా ప్రమాణాలు పాటించకపోయినా సం బంధిత దుకాణదారులపై చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ హెచ్చరిం చారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉం చుకుని దుకాణదారులు, ప్రజలు పోలీ సులకు సహకరించాలని కోరారు.

ప్రతి ఇంటా వెలుగులు నింపాలి

రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దీపావళి శుభాకాంక్షలు

నల్లగొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి




దీపావళి పండుగను పుర స్కరించుకుని రాష్ట్ర ప్రజలంద రికీ రోడ్లు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియా లని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లోని చీకట్లు తొలగిపోయి విజయాలు సిద్ధిం చాలని, లక్ష్మీదేవి కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సిరిసం పదలతో అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. దీపావళి వేడుకలను జరుపుకునే సమయంలో చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జర గకుండా తగిన జాగ్రత్తలు పాటించా లని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్య మిస్తూ గ్రీన్ క్రాకర్స్‌తో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు..

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా, నవంబర్ 07 వుదయం ప్రతినిధి



చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతుల వ లె తెల ంగాణ లోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలిని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభా కాంక్షలు తెలిపారు.. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళి పండుగను జరుపుకుంటామని.. నరకా సుర వధతో దీపావళి పండుగ జరిగి నట్లు.. మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాల న్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. పూజలకు ప్రత్యేకమైన కార్తీక మాసంలో చేసే పూజలు ఫలించాలని ఆయన ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దీపాలు శుభాకాంక్షలు తెలిపారు.

37 ఏళ్ల ఉపాధ్యాయ ప్రస్థానానికి ఘన వీడ్కోలు



విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన సుంకరి బిక్షం గౌడ్‌కు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి

నల్గొండ జిల్లా మునుగోడు పట్టణ కేంద్రంలో విద్యారంగంలో 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన సుంకరి బిక్షం గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తికి అంకితమైన ఆయన తన బోధనతో ఎంతోమంది విద్యార్థు లను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. విద్యా ర్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సమాజం పట్ల నిబద్ధత వంటి విలువలను అలవరిస్తూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయం లోనూ ఆయన తనదైన పాత్ర పోషించారు. టీజేఏసీ ఉద్యమంలో ఉపాధ్యాయునిగా చురుకుగా పాల్గొంటూ పలు ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించారు. ముఖ్యంగా పీఆర్సీ సాధన కోసం ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ముందుండి ఉద్యమిస్తూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల ఉద్యోగుల్లో చైతన్యం నింపి వారిని ఉద్యమబాటలో నడిపించారు. ఉపాధ్యాయు డిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఉద్యమకా రుడిగా ఉద్యోగుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సుంకరి బిక్షం గౌడ్ ఉద్యోగ విరమణ పొందుతున్నప్పటికీ, సమాజానికి ఆయన చేసిన సేవలు, విద్యార్థుల జీవితాల్లో నింపిన స్ఫూర్తి, ఉద్యోగుల హక్కుల కోసం సాగించిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుండిపో తాయని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది వృత్తిపరమైన ప్రయాణానికి ముగింపు మాత్ర మేనని, సామాజిక సేవా ప్రస్థానానికి కాదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి పీఏ మధు రెడ్డి, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, చిట్యాల మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ గౌడ్ తదితరులు హాజర య్యారు. అలాగే సుంకరి బిక్షం గౌడ్ కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొని ఆయనకు ఘనంగా సన్మానం చేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొనేలా ఏర్పాట్లు చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 8వ తేదీన (ఆదివారం) పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని పండుగ వాతావర ణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల లబ్ధిదారులు తమ సొంత ఇంటిలో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించా లని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, డిప్యూటీ సీఈఓలు సంయుక్తంగా హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిష నర్లు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్మాణాలు పూర్తయిన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు గోడపై 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' లోగో స్టిక్కర్‌ను అతికించి, లబ్ధిదారుల వివరా లను పెయింటింగ్ చేయాలని సూచించారు. నవంబర్ 8వ తేదీన లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు దీపాలు వెలిగించి, అధికారిక 'INDIRAMMA INDLU' మొబైల్ యాప్ ద్వారా కుటుంబ సభ్యులతో గ్రూప్ ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో ఫోటోలను పోస్టు చేసే సమయంలో @Indirammaindlu, @tghd.official, @telanganacmo ఖాతాలను ట్యాగ్ చేయడంతో పాటు #Indirammaindlu, #MaaIndirammaIntloDeepavali హ్యాష్‌ట్యాగ్‌లను తప్పనిసరిగా వినియోగించా లని సూచించారు.

అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా నికి సంబంధించిన ముందు, తర్వాత ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికా రులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి దీపావళి శుభాకాం క్షలు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినందున అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచే యాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, హౌసింగ్ డీఈఈలు, ఏఈలు ప్రతి ఇంటి వద్ద అవసరమైన ఏర్పాట్లను పర్య వేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన సొంత ఇంటి కలను సాకారం చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ మరింత ఆనందాన్ని నింపేలా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని జిల్లాలో విజయవం తంగా నిర్వహించాలని అధికారులు స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై కంచర్ల ఆగ్రహం

- ఎక్స్‌రే విభాగానికి తాళం.. పారిశుధ్యం అధ్వానం
- చిన్నారులకు కనీస వసతుల కరువు
- మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, నిర్వహణ లోపాలపై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొ రేటర్లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలు, వార్డులను పరి శీలించారు. రోగులతో మాట్లాడి వారు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బందిని ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుప త్రిలో మూడేళ్ల క్రితమే మంజూరైన ఎంఆర్ఐ స్కాన్ సేవలు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, సిటీ స్కాన్ సేవలు సక్రమంగా అందడం లేదని ఆయన ఆరోపించారు. త్రీడీ ఎక్స్‌రే విభాగానికి తాళం వేసి ఉండటంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చిన్నపిల్లల విభాగంలో అప్పుడే పుట్టిన శిశువులకు ఉప యోగించే ర్యాప్‌లు అందుబాటులో లేకపోవ డంతో పాత బట్టల్లో చుట్టి ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని, జనవరి నెలలోనే పాత శానిటేషన్ కాంట్రాక్టు ముగిసినా కొత్త కాంట్రాక్టర్‌ను నియమించక పోవడంతో అపరిశుభ్రత నెలకొందన్నారు. వెంటనే కొత్త కాంట్రాక్టర్‌ను నియమించి పారి శుధ్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల కేసులు ప్రైవేటు ఆసుపత్రులకు తరలిపోతున్నా యని, ప్రైవేటు ఆసుపత్రులతో కుమ్మక్కు కార ణంగానే ఈ పరిస్థితి ఏర్పడుతోందని కంచర్ల ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గడంపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు రూ.35 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం చేపట్టామని, అందులో 50 ఐసీయూ పడకలు, 25 డయా లసిస్ పడకలు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆ విభాగం నిరుపయో గంగా ఉండటం బాధాకరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.270 కోట్లతో 42 ఎకరాల విస్తీర్ణంలో నల్లగొండ మెడికల్ కళా శాలను నిర్మించామని, రూ.45 కోట్లతో నర్సింగ్ కళాశాల, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశామని వివ రించారు. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక మంత్రికి ఆసుపత్రి విస్తరణ అవసరాన్ని వివరించామని తెలిపారు. అప్పటికే రూ.20 కోట్లతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూ రయ్యాయని, మరో రూ.250 కోట్లు కేటాయించి 1,200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరినట్లు గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు నిలిచిపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి, కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆసుపత్రి ఉన్నతా ధికారులు తక్షణమే సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం, అవ సరమైన మౌలిక సదుపాయాలు అందించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్‌రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల యాదగిరి, భాషాపాక హరికృష్ణ, దండంపెల్లి సత్తయ్య, మెరుగు గోపి, లతీఫ్, జమాల్ ఖాద్రి, పెరిక కరణ్ జయరాజ్, అశ్వాక్, అఫ్జల్, శంషుద్దీన్, సింగం లక్ష్మి , వజ్జ శ్రీనివాస్, వంటల అవినాష్, అశోక్‌రెడ్డి, కంకణాల వెంకటరెడ్డి, కందుల లక్ష్మయ్య, అనిల్ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెతో వైద్య సేవలకు ఆటంకం

- పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు తప్పని ఇబ్బందులు
- పేద ప్రజలకు అందని వైద్య సేవలు.. 26వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె
- ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగుల నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతుండటంతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రభావం పడుతోంది. ముఖ్యంగా పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, ఏరియా ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకం ఏర్పడటంతో పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే నిరుపేదలకు సరైన సమయంలో వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆసు పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొం టోందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద ప్రజలకు ప్రైవేట్ వైద్యం మరింత భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 26వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తమ ఆందోళనను వినూత్నంగా వ్యక్తం చేశారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వైద్య సేవలపై సమ్మె ప్రభావాన్ని దృశ్యరూపంలో ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ప్రజారోగ్య సేవల్లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పాత్ర ఎంత కీలకమో తెలియజేస్తూ ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం అత్య వసరమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించి నిరవధిక సమ్మెకు ముగింపు పలకాలని, పేద ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్ర మంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు డాక్టర్ రాంబాబు, మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్, ఫిజి యోథెరపిస్ట్ డాక్టర్ ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పీ ప్రతిభ, డాక్టర్ వెంకటేశం, డెంటల్ టెక్నీషియన్ శ్రీనివాస్, డాక్టర్ గణేష్, ఎండీ ఖలీమ్, డాక్టర్ టి. రవి తదితరులతో పాటు ఎంఎల్‌హెచ్‌పీలు, నర్సింగ్ అధికా రులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- 60 మంది లబ్ధిదారులకు రూ.33.55 లక్షల చెక్కులు పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి


నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



నల్గొండ పట్టణ కేంద్రంలో గుత్త సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నేడు వివిధ అనారోగ్య సమస్య లతో పలు ప్రైవేట్ ఆసుప త్రుల్లో చికిత్స పొందిన నిరుపే దలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా మంజూరైన రూ.33,55,500 విలువైన చెక్కులను 60 మంది లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం నల్గొండ పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతోం దన్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పేదలకు ఆర్థిక సహాయం అందిందని పేర్కొన్నారు. నిరుపేద లకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తూ సహాయం అందించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

కష్టకాలంలో కాపాడేది 'నేస్తం'.. మిత్రుడికి కన్నీటి ఓదార్పు

చండూరు, నవంబరు 7(వుదయం)



స్నేహానికి కష్టమొస్తే మేమున్నా మంటూ ముందుకొచ్చి మానవ త్వాన్ని చాటుకున్నారు కొందరు బాల్య మిత్రులు. పట్టణానికి చెందిన మిత్రుడి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ బాధాకరమైన సమయంలో మిత్రుడికి కొండంత అండగా నిలిచారు.

ఆమె కుమారుల చిన్ననాటి, పదో తరగతి స్నేహితులంతా ఒక్కటై బాధిత కుటుంబానికి శనివారం రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అంద జేశారు. మృతురాలి ఇంటికి చేరుకున్న స్నేహితులు వారిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టకా లంలో రూ.15 వేల నగదు సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్ర మంలో అశోక్, ప్రవీణ్, ప్రసాద్, మోబిన్, రవి, జ్ఞానేశ్వరి, విజయలక్ష్మి తదితర స్నేహితులు పాల్గొన్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తమను స్వచ్ఛమైన స్నేహంతో ఆదుకున్న బాల్య మిత్రులకు మృతురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పొరుగు సేవల ప్రాతిపదికన చేపట్టనున్న అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయా పోస్టులు, వైద్య ఆరోగ్య శాఖ లో భర్తీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీ విషయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆశ చూపే దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టులు వైద్య ఆరోగ్య శాఖ లోభర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి వివరాలను సంబంధిత శాఖ అధికారులు నిర్ణీత నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలిస్తారని, అభ్యర్థులు సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలు, సంబంధిత అర్హతలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోస్టుల భర్తీలో ఎలాంటి అవకతవకలకు, సిఫార్సులకు, అక్రమ పద్ధతులకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అభ్యర్థుల అర్హతలు, సమర్పించిన ధ్రువ పత్రాలు, వర్తించే నిబంధనల ఆధారంగానే ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని, ఎవరికీ ప్రత్యేక ప్రాధాన్యత, అనధికారికంగా ఉద్యోగం కల్పించే అవకాశం ఉండదని తెలిపారు. ఎంపిక జాబితాలో పేరు వచ్చేలా చేస్తామని చెప్పి, అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, వ్యక్తిగతంగా సంప్రదించి ప్రలోభాలకు గురిచేసినా వారి మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, సేవా ప్రాతిపదికన చేపట్టే పోస్టుల భర్తీలో దళారులు, మధ్యవర్తుల ప్రమేయానికి ఎలాంటి అవకాశం లేదని, అభ్యర్థులు తమ అర్హతలు, సమర్పించిన దరఖాస్తులపై మాత్రమే ఆధారపడాలని, పోస్టుల భర్తీకి సంబంధించి ఏవైనా సందేహాలు, సమాచారం అవసరమైనప్పుడు సంబంధిత మహిళా, శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అధికారుల నుంచి వచ్చే



సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని, సోషల్ మీడియా, ఇతర అనధికారిక మార్గాలలో ప్రచారమయ్యే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థ ద్వారా మహిళలు, చిన్నారులకు అందించే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక విద్య తదితర సేవలు మరింత సమర్థవంతంగా అందించడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాల పాత్ర ఎంతో కీలకమని, ఈ నేపథ్యంలో ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో సత్తా చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి కళాశాల ఉన్నతవిద్యాశాఖ చేపట్టిన జిజ్ఞాస విద్యార్థి ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు రూపొందించిన "స్మార్ట్ అటెండెన్స్ ట్రాకింగ్ సిస్టం" అనే ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి తెలిపారు. కళాశాలలోని కంప్యూటర్ ఫ్యాకల్టీ సానియా ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో బహుమతిని సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పన్నెండు వేల రూపాయల నగదు బహుమతిని అందించారు. ఈ



సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శనివారం రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జి.భవ్యశ్రీ,సి.హెచ్ అంకిత,రచన,నదీం, వివేక్ చారిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్దన్, అధ్యాపకులు ఎం రాజేశ్వర్, డాక్టర్ ఇ. శారద, జిజ్ఞాస కోఆర్డినేటర్ డా.వి. దేవేందర్, రోజు మేరీ, సానియా పాల్గొన్నారు.

డయాలసిస్ సేవల్లో సరికొత్త మైలురాయి.. 19,131 చికిత్సలు పూర్తి!

- **10 బెడ్లకు పెరిగిన సామర్థ్యం.. మూడు షిఫ్టుల్లో రోజుకు 30 మంది రోగులకు వైద్య సేవలు**
- **దూర ప్రాంతాల కిడ్నీ రోగులకు స్థానికంగానే ఉచిత డయాలసిస్ సేవలు**
- **మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్**

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ కేంద్రం విశేషమైన ప్రగతిని సాధిస్తోందని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సిహెచ్ కిరణ్ (ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్) ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో అపెక్స్ కిడ్నీ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2023 జూన్ 14న ప్రారంభమైన ఈ కేంద్రం ఇప్పటివరకు మొత్తం 19,131 డయాలసిస్ చికిత్సలు పూర్తి చేసుకొని మరో కీలక మైలురాయిని చేరుకుందని అన్నారు. రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలో డయాలసిస్ సౌకర్యాలను విస్తరించామని, ప్రస్తుతం 10 డయాలసిస్ బెడ్లు అందుబాటులో ఉన్నాయని, మూడు షిఫ్టుల్లో రోజుకు సుమారు 30 మంది రోగులకు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. డయాలసిస్ కేంద్రంలో రోగులకు నిరంతరాయంగా మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సూచనలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఈ డయాలసిస్ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. గతంలో డయాలసిస్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో రోగులు ప్రయాణ ఖర్చులు, సమయం, శారీరక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం స్థానికంగానే చికిత్స అందుబాటులో ఉండటంతో వారికి ఎంతో ఊరట లభిస్తోందని వివరించారు. డయాలసిస్ రోగులు కేవలం చికిత్సకే పరిమితం కాకుండా నెలవారీ ఆరోగ్య సంరక్షణ, అవసరమైన మందుల వినియోగం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. వైద్యులు ఇచ్చే సలహాలు, ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించుకోవాలని తెలిపారు.



కొత్త రోగులకు స్లాట్లు అందుబాటులో

ప్రస్తుతం డయాలసిస్ అవసరమైన కొత్త రోగుల కోసం ఖాళీ స్లాట్లు అందుబాటులో ఉన్నాయని డయాలసిస్ యూనిట్ ఇన్‌చార్జ్ తిరుపతి వెల్లడించారు. అవసరమైన రోగులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సంప్రదించి అందుబాటులో ఉన్న స్లాట్ల వివరాలు తెలుసుకొని నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు 19,131 డయాలసిస్ చికిత్సలు పూర్తి చేయడం, 10 బెడ్ల సామర్థ్యంతో మూడు షిఫ్టుల్లో సేవలు కొనసాగించడం ద్వారా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డయాలసిస్ కేంద్రం జిల్లా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నిరంతరం వైద్య సేవలు అందిస్తోందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):-

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన పేద కుటుంబాల ఇళ్లలో ఈ నెల 8వ తేదీన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా అధికారులు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహాల ముందు దీపాలు వెలిగించి దీపావళి సంబరాలు జరుపుకోవాలి. ఈ సందర్భంగా తమ ఇందిరమ్మ ఇంటి ముందు కుటుంబ సభ్యులందరితో కలిసి దీపం వెలిగించి, ఆ ఆనంద క్షణాన్ని ఫొటో రూపంలో భద్రపరచుకోవాలి. అనంతరం ఆ ఫొటోను ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. అలాగే సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ @indirammaindlu, @TGHD_official, @TelanganaCMO పేజీలను ట్యాగ్ చేయాలి. #ఇందిరమ్మఇండ్లు, #మాఇందిరమ్మఇంట్లోదీపావళి అనే హ్యాష్‌ట్యాగ్‌లను జత చేయాలి. ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి సంబంధించిన గుర్తుతో పాటు లబ్ధిదారుల వివరాలను ఏర్పాటు చేయనున్నారు. గ్రామాలు, వార్డుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. అదేవిధంగా గ్రామపంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన



పూర్వపు, ప్రస్తుత చిత్రాలతో ప్రత్యేక చిత్రపటాలు, ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేయనున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని, తమ సొంతింటిలో తొలి దీపావళిని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఈ పండుగ లబ్ధిదారులది.. ఈ ఇల్లు వారి సొంతం.. ఈ ఆనందం అందరిది. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబిదారులందరూ నవంబర్ 8న నిర్వహించే 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.



గ్రామీణాభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యం

ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 7 :

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని జంబులధరి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, వీఓ భవన నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన భవనాలతో గ్రామస్థాయి సంస్థలు బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. మంజూరైన పనులను అధికారులు వేగంగా, నాణ్యతతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో రైతులకు ఉపయోగపడే పొలం బాట రహదారుల పనులను కూడా దశలవారీగా చేపడతామని, పొలాలకు రవాణా సౌకర్యం కల్పించడం తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

డిగ్రీ కాలేజీలో క్యాన్సర్ పై అవగాహన



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ లో శనివారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ, మహిళా సాధికారత విభాగం ఇంచార్జి రోస్ మేరీ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ జువా లాజి లెక్చరర్ బీ.వెంకటేశం లు ఆధ్వర్యం లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరూ కూడా క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని, అది ఎలా వస్తుందో కారణాలు తెలుసుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అందుకోసం తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం మరియు ఇతర జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐ ఎం ఎ తెలంగాణ మెంబర్ డా రావూ జీ, డా సునీత లు విద్యార్థులకు మరియు సిబ్బందికి క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తమ ఆహార వ్యవహారాల విషయం లో జాగ్రత్తలు తీసుకోవడం, ఎక్సర్సైజ్ చెయ్యడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే క్యాన్సర్ దాని లక్షణాలు, దేహం లో అది ఎలా వ్యాపిస్తదో మరియు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు చాలా కూలంకషంగా వివరిస్తూ విద్యార్థులు క్యాన్సర్ పై అడిగిన అనేక ప్రశ్నలకు చాలా ఓపికగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి మరియు సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్ధన్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా శారద, ముంజం రాజేశ్వర్, డా దేవేందర్ రెడ్డి, రోస్ మేరీ, వెంకటేశం, కృష్ణవేణి, నాన్ టీచింగ్ స్టాఫ్ సత్యనారాయణ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

జన్నారం,నవంబర్7(వుదయం విలేఖరి)

జన్నారం మండలంలోని చింతగూడ రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉద్యాన పంటల్లో మరియు ఆయిల్ పామ్ లో ఎలినినో ప్రభావం మరియు వాటి నివారణా చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులలో భూగర్భ జల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని మరియు వాతావరణంలో సాపేక్ష ఆర్ద్రత (ఆర్. హెచ్) తగ్గుతుందని తెలిపారు. దీనివల్ల వాతావరణంలో ఆశ్రయమైన తేమ కొరత ఏర్పడుతుందన్నారు. ఇలా ఆయిల్ పామ్ సాగుపై ఎల్ నినో ప్రభావం మరియు నివారణ చర్యలపై రైతులకు వివరంగా తెలిపారు.ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఉద్యాన అధికారి కె. సహజ ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.అంతేకాకుండా ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీలను రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ నాసాని రాజన్న, గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్, ఉద్యాన శాఖ అధికారిణి కె. సహజ, కె.వి.కె శాస్త్రవేత్తలు మహేష్, సాధ్వి, మండల వ్యవసాయ అధికారి వీరన్న, ఏఈఓ రమేష్, హెచ్ ఈ ఓ రాణి, ఎఫ్ ఇ ఎస్ మాట్రిక్స్ ప్రతినిధులు సురేందర్, కవిత, శ్రీకాంత్, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

పి ఎం శ్రీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 18 పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థుల విజ్ఞాన యాత్ర పారిశ్రామిక యాత్ర చేపట్టాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలో పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి నిధుల ఖర్చు పనుల పురోగతిపై సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఎం.శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను పారదర్శకంగా ఖర్చు చేసి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలన్నారు. అదనపు తరగతి గదులు నిర్మాణం మౌలిక వసతులు విద్యార్థుల కొరకు కంప్యూటర్



శిక్షకులు, యోగా ,కరాటే శిక్షణ, విద్యార్థులను విజ్ఞాన యాత్రలు, పారిశ్రామిక యాత్రలు తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమాలలో పురోగతి సాధించాలన్నారు. నిర్లక్ష్యం వహించే ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు శ్రీనివాస్, ఆబిద్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

12 ఏళ్లు నరకయాతన.. మృత్యువును జయించిన గోపాల్..!

జన్నారం,నవంబర్7(వుదయం విలేఖరి)

జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన సేపూరి గోపాల్ గత 12 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో నరకయాతన అనుభవిస్తున్నారు. కుటుంబాన్ని పోషించుకోవాలనే ఆశతో గల్ఫ్ దేశమైన మస్కట్‌కు వెళ్లి పనిచేసిన ఆయన, అక్కడ అధిక పని ఒత్తిడి, తాగునీటి సమస్యలు తదితర కారణాలతో కిడ్నీ వ్యాధి బారిన పడ్డారు. 2014 నుంచి 2020 వరకు ప్రతి నెల సుమారు రూ.10 వేల విలువైన మందులు వాడుతూ చికిత్స పొందారు. అయినప్పటికీ వ్యాధి తీవ్రం కావడంతో 2020 నుంచి 2026 వరకు ప్రతిరోజూ డయాలసిస్‌పై ఆధారపడి జీవనం సాగించారు. కిడ్నీ మార్పిడి కోసం 2023లో జీవన్‌దాన్ పథకంలో నమోదు చేసుకోగా, ఎట్టకేలకు 2026 అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ఒకవైపు ప్రాణాలు నిలుపుకోవడానికి పోరాటం,మరోవైపు కుటుంబ పోషణ, ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం ఆ కుటుంబం ఎన్నో కష్టాలు ఎదుర్కొంది. అప్పులు చేసి జీవనం సాగిస్తున్న గోపాల్, 2022లో చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకొని దానిపైనే కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

కిడ్నీ మార్పిడితో గోపాల్‌కు కొత్త జీవితం లభించినప్పటికీ,ఆర్థికంగా ఆ కుటుంబం ఇంకా కోలుకోలేని పరిస్థితిలో ఉంది. చికిత్సకు చేసిన అప్పులు, ప్రస్తుత వైద్య ఖర్చులు ఆ



కుటుంబానికి భారంగా మారాయి. ఈ క్లిష్ట సమయంలో దాతల సహకారం ఆ కుటుంబానికి ఎంతో అవసరం.మానవత్వం ఉన్న దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు,గల్ఫ్ ప్రవాస భారతీయులు, దాతృత్వ హృదయాలు కలిగిన ప్రతి ఒక్కరూ స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నారు.మీరు అందించే ఆర్థిక సహాయం గోపాల్ కుటుంబానికి ఎంతో విలువైన సహాయం. మీ చిన్న చేయూత ఒక నిరుపేద కుటుంబానికి పెద్ద భరోసా కాగలదు.ఆర్థిక సహాయం అందచేయలనుకునే వారు ఫోన్ పే/ గూగుల్ పే నెంబర్ 9999753990కు చేయగలరని కోరుతున్నారు.

వృద్ధురాలుకు అమృత కలశం అందచేత

దండేపల్లి: నవంబర్ 07 (వుదయం విలేఖరి)



దండేపల్లి మండల కేంద్రానికి చెందిన మీనుగు ప్రవీణ్ స్రవంతి కూతురు ఆద్య మొదటి పుట్టిన రోజు సందర్భంగా శనివారం దండేపల్లిలోని సింగం రాజవ్వ అనే నిరుపేద వృద్ధురాలికి ఆద్య తాత మీనుగు అంజన్న పద్మ చేతుల మీదుగా సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో కూడిన అమృత కలశం అందచేశారు అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న ఆద్య కు బాబా వారి శుభ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భజన మండలి తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాపర్తి రాజన్న,సేవాదళ్ కోఆర్డినేటర్ పసుపు నూటి సాయిరాం,రామగిరి ప్రేమ్ సాగర్,దుర్గం గురవయ్య, కట్ట శ్రీధర్,మొండి,హబీబ్ పాషా పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో రామకృష్ణ

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

పెంచికల్‌పేట్ మండలంలోని గుంట్లపేట్, బొంబాయి గూడ గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు సాగు చేస్తున్న మిర్చి, కంది పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందుల వినియోగంపై రైతులకు పలు సూచనలు చేశారు. కంది పంట పూత దశలో ఉన్నందున పుష్పాలు, కాయలను ఆశించే పురుగుల నివారణకు తగిన మందులను సిఫారసు చేసిన మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు. అలాగే పూత, కాయ దశలో వచ్చే తెగుళ్లు, పురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మిర్చి పంటలో చీడపీడల నివారణకు తగిన మందులను సూచించిన మోతాదులో వినియోగించాలని సూచించారు. రైతులు పంటల సాగులో వ్యవసాయ శాఖ



సూచనలు పాటిస్తూ, మందులను సరైన మోతాదులోనే వినియోగించాలని వ్యవసాయ అధికారి రామకృష్ణ కోరారు. పంటల సాగు, చీడపీడల నివారణకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

బెజ్జూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బెజ్జూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ ఎస్ఐ కె. రమేష్ పాల్గొని ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, యుపిఐ మోసాలు, ఫేక్ కాల్స్,ఒటిపి మోసాలు, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం, పిన్ ,ఒటిపి వంటి వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే www.cy-



bercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఎస్ఐ కె. రమేష్ సూచించారు.

ఆపరేషన్ నిమిత్తమై ఇద్దరు మహిళలకు సకాలంలో రక్తం అందజేత

కామారెడ్డి, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వేరు వేరు ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై నీలిమ (28), అల్లే యశ్విత (26)లకు బి పాజిటివ్ అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అధికం అజయ్ గౌడ్, మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన బత్తిని రమేష్ లు మానవతా దృక్పథంతో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసే రక్తదాతలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం గుండె జబ్బులు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని, రక్తదానం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడమే కాకుండా మన ప్రాణాలను కాపాడుకోవడం అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిస్వార్థంగా రక్తదానానికి ముందుకొచ్చిన రక్త



దాతలు అధికం అజయ్ గౌడ్, బత్తిని రమేష్ లకు కృతజ్ఞతలను, అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకం బాల కిషన్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు


జిల్లా కలెక్టర్ కె హరిత

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగను పురస్కరించుకొని . దీపావళి పండుగ జిల్లా కలెక్టర్ కె హరిత శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషం, ఆనందం వెల్లివిరియాలని కోరారు ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో చిన్న పిల్లలు మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు.

ఎంజీఎం ఆసుపత్రిలో బాధితులకు పుట్ట మధూకర్ పరామర్శ



మంథని, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంథని పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పుప్పాల తిరుపతి తండ్రి రామయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పూదరి సమ్మయ్య గౌడ్ భార్య శంకుతలను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి
- ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) 2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి తెలిపారు శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్-2026 ప్రక్రియ ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం గైర్హాజరు చిరునామా మార్పు మరణించిన ద్వంద (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ -2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు ఈ అవకాశం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు

ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు మరొక అవకాశం

ఎస్ఐఆర్ -2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు గైర్హాజరు చిరునామా మార్పు మరణం డబుల్ తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ జాబితాలో తమ పేర్లు ఉండి ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని అర్హులైన వారు నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని సూచించారు ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆన్‌లైన్ సౌకర్యం

ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు ఒకే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు గతంలో ఎన్యుమరేషన్ ఫారం ఎందుకు సమర్పించలేకపోయారో వివరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు చిరునామా మారిన వారు సంబంధిత చిరునామా ఆధారాలను సమర్పించాలని తెలిపారు అదే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు కొత్త చిరునామాకు సంబంధించిన ఆధారాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు సమర్పించిన ఫారాలను సంబంధిత ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తుది ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొత్తం 77 వేల మంది గైర్హాజరు చిరునామా మార్పు మరణించిన ద్వంద (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సమన్వయంతో (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు ఇంటిని మరోసారి క్షేత్ర స్థాయిలో సందర్శించి వారి వివరాలను పరిశీలించాలని సూచించారు అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని తెలిపారు ఫోన్ నంబర్లు ఈ-మెయిల్ ఐడీలు అనుసంధానమై ఉన్న (ఏ ఎస్ డి డి) ఆబ్సెంట్ షిఫ్టెడ్ డెత్ డబుల్ ఓటర్లకు వాట్సాప్ ఈ-మెయిల్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను పంపించాలని ఆదేశించారు ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు ఓటరు జాబితాలో పారదర్శకత ఉండేలా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఒకే ఓటరు పేరు రెండుసార్లు నమోదు కాకుండా ద్వంద్వ ఓటింగ్‌కు అవకాశం లేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ప్రసునాంబ ఆర్డీఓ లు తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



సమాజ మార్పు కోసం విప్లవ పోరాటాలే మార్గం

- అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ప్రగతిశీల మహిళా సంఘం (POW) జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల లక్ష్మి

పెద్దపల్లి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభ తీగుట్ల రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రధాన వక్తగా ప్రగతిశీల మహిళా సంఘం (POW) జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల లక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజల హక్కుల కోసం, సమానత్వం కోసం జరిగిన అనేక పోరాటాల్లో వేలాది మంది విప్లవకారులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. వెట్టి చాకిరీకి, భూస్వామ్య దోపిడీకి, అంటరానితనానికి, కుల వివక్షకు వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని, సమసమాజ స్థాపన కోసం అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ఈ పోరాటాల ఫలితంగా నేటి సమాజంలో అనేక హక్కులు, మార్పులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. దోపిడీ లేని సమాజం, పేదలకు సమాన హక్కులు కలిగిన ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పడాలని అమరవీరులు కలలు కన్నారని తెలిపారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటం, గోదావరి లోయ పోరాటాలు, కరీంనగర్-సిరిసిల్ల ప్రాంతాల్లో జరిగిన ప్రజా ఉద్యమాల్లో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా వారు ఆశించిన సమానత్వం, సామాజిక న్యాయం, దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దేశంలో పేదరికం, నిరుద్యోగం, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణపై ప్రజల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సభలో జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, ఈసంపల్లి రాజేందర్, మార్త రామన్న, తీగుట్ల రాములు, బరుపటి మల్లయ్య, తీగుట్ల శ్రీనివాస్, మల్లేష్, కనుకయ్య, ఆడెపు శ్రీనివాస్, రంగయ్య, చిలుక శంకర్, శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటి వెలవ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)



మొట్టమొదటి వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు శనివారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జూపల్లి బాలమ్మ వెలమ కన్వెన్షన్ హకీంపేట్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జువ్వాడి నర్సింగరావుని కలిసి పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకుముందు మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కుటుంబంతో తనకు మొదటి నుంచి మంచి అనుబంధం ఉందని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాజీ రాజ్య సభ సభ్యులు కెవిపి రామచందర్ రావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య జువ్వాడి కృష్ణ రావు లతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్.



జువ్వాడి నర్సింగరావును గజమాలతో సన్మానించిన తిరుమల గంగాధర్

కార్యక్రమంలో భాగంగా జువ్వాడి నర్సింగరావు ని హృదయపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శాలువా కప్పి గజమాల తొ సన్మానించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ముందుగా మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ నాయకులు చిట్మిల్లి రంజిత్ గుప్తా దండవేణి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎక్స్‌ట్రాజెన్ రోవర్ వినియోగంపై శిక్షణ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- పునఃసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశం
- ఫీల్డ్ సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

పెద్దపల్లి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)



భూ సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి ఎక్స్‌ట్రాజెన్ రోవర్ పరికరాల వినియోగంపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అదనపు(రెవిన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ , భూ రికార్డుల కమీషనర్ అండ్ డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం.. పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న భూముల పునఃసర్వే (రీసర్వే) కార్యక్రమంలో భాగంగా ఎక్స్‌ట్రాజెన్ రోవర్ వినియోగం నిర్వహణపై శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల పునఃసర్వేను పక్కాగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శిక్షణ ద్వారా పొందిన సాంకేతిక నైపుణ్యాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో వినియోగించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత కాలపరిమితిలోగా పునఃసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో పునఃసర్వే పనులను వేగవంతం చేయడం మరియు ఫీల్డ్ సిబ్బంది యొక్క సాంకేతిక సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సోమేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్లు సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లు, గ్రామ పంచాయతీ అధికారులు (జిపిఒలు) సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



అల్లం నారాయణ కుటుంబానికి పుట్ట మధూకర్, కోరుకంటి చందర్ పరామర్శ

మంథని, నవంబర్ 7 (ఉదయం ప్రతినిధి):

మంథని మండలం గాజులపల్లి గ్రామంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ తల్లి బుచ్చమ్మ మృతి చెందడంతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అల్లం నారాయణను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుచ్చమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.



అల్లం బుచ్చమ్మకు ప్రముఖుల ఘన నివాళి

అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులకు పరామర్శ

మంథని, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

మంథని మండలం గాజులపల్లి గ్రామంలో వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బుచ్చమ్మ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తదితరులు హాజరై బుచ్చమ్మ పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులు రాజయ్య, వీరయ్య, నారాయణలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గంట చక్రపాణి, మాజీ కల్లుగీత చైర్మన్ పల్లె రవికుమార్, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే నాయకులు మారుతి సాగర్, యోగానంద్, నగునూరి శేఖర్, సీనియర్ జర్నలిస్టులు అవ్వారి భాస్కర్, కందుకూరి రమేష్‌బాబు, గొర్ల బచ్చన్న, బీఆర్ లెనిన్, చెల్మల సుధాకర్, తిరుపతి నాయక్, లాయక్ పాషా, అంకరి ప్రకాష్, ఎలగందుల రవీందర్ కళ్యాణం ధనరాజ్ తో పాటు హైదరాబాద్ నుండి వచ్చిన జర్నలిస్టు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పారదర్శకంగా పంపిణీకి సిద్ధం చేయాలి

పెద్దపల్లి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పాండవుల గుట్ట సమీపంలో నిర్మించిన గత ప్రభుత్వం ఆధ్వర్యంలో సుమారు 240 ఇళ్ళను నిర్మించ తనపెట్టారు. శనివారం మండల తహసీల్దార్ కు మండల భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు నాయకులు కలిసి డిమాండ్ మేరకు గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పారదర్శకంగా పకడ్బందీగా గతంలో అధికారుల సమక్షంలో 160 మంది లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియ ద్వారా సెలెక్ట్ చేశారన్నారు. ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మాణంలో ఉన్న మౌలిక వసతులు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా గతంలో ఎంపిక చేసిన వారికి ముందుగా అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం మండల తహసిల్దార్ రాపల్లి రాముడు కు వినతి ద్వారా సమస్యల ను విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ. నూనెటి సంపత్ కుమార్. మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిని అధికారుల కు అందించి మాట్లాడారు. పంపిణీ వ్యవస్థలో భాగంగా గతంలో నిర్ణయించబడిన గుర్తించిన లబ్ధిదారులకు ముందుగా అవకాశం కల్పించాలని అనంతరం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియను ద్వారా నిజమైన లబ్ధిదారులకు చెందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు లబ్ధిదారులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుకు మరో అవకాశం.. 21 వరకు గడువు

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటర్ల నమోదు, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందన్నారు. ఈ విషయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ఏఎస్‌డీ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రదర్శించాలని సూచించారు. పేర్లు తొలగించడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఈ వివరాలను ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పాత ఎపిక్ నంబరు ఆధారంగా ఈసీఐ వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు మహేష్, జయంత్, ఎన్నికల విభాగం అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లిలో కేత్ బచావ్ అభియాన్..!!

మల్యాల మండలం నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో కేత్ బచావో అభియాన్, పంటలపై ఎల్ నినో ప్రభావం మరియు యాసంగిలో ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర దీపక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులతో నిర్వహించారు. రైతులు వానకాలం పంటల కోతల అనంతరం పంట అవశేషములను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం మరియు పర్యావరణ కాలుష్యం జరుగుతుంది, కావున పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు.రైతులు ఎల్ నినో ప్రభావము ఎక్కువగా ఉండటంవల్ల పంటలను సంరక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని , రైతులు వరి పంట కోసిన తరువాత పంట కుంటలు వీబీజీ రామ్ జి పథకం క్రింద ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎండాకాలం లో పశువుల కొరకు పశుగ్రాసం సాగు చేయాలని తెలుపడం జరిగింది. ముఖ్యంగా యాసంగిలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నందున వరికి బదులు ఆరుతడి పంటలు అయిన మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు,నూనె గింజ పంటలు అయిన ప్రొద్దుతిరుగుడు, వేరుశనగ వైపు మల్లాలని తెలిపారు. రైతులు ఉద్యానవన శాఖ క్రింద తక్కువ నీటితో, తక్కువ రోజులు పంట అయిన కూరగాయలు పండించి ఆదాయం పొందాలని, మామిడి, ఆయిల్ పామ్ తోటలకు ఎండాకాలంలో డ్రిప్ ద్వారా నీటి తడులు ఇచ్చి కాపాడుకోవాలని అలాగే ఆయిల్ పామ్ సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చని , రైతులు సోలార్ ఫెన్సింగ్ మరియు డ్రిప్ పరికరాల రాయితీ కొరకు ఉద్యానవన శాఖను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లత, ఉప సర్పంచ్ లక్ష్మణాచారి, వార్డ్ సభ్యులు , ఏఈఓ కే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, ఎలెక్ట్రిసిటీ సిబ్బంది, జీపీవో , తదితర రైతులు పాల్గొన్నారు.



దొంతాపూర్‌లో ఎండిన పొలాలు

- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం కొప్పుల ఈశ్వర్
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజం

ధర్మపురి నవంబర్7(వుదయం ప్రతినిధి):



సాగునీరు అందక ఎండిపోతు న్న వరి,పత్తి పొలాలను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వ ర్ దొంతాపూర్ గ్రామంలో పరిశీలించారు.పంటలు ఎండుతుండ టంతో తీవ్ర ఆందోళనలో ఉన్న మండల లింగయ్య, భీమయ్య, చంద్రయ్య తదితర రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గోదావరి పక్కనే ఉన్నప్ప టికీ,గత ఆరు నెలలుగా దొంతా పూర్ లిఫ్ట్‌లో మోటార్లు కరాబై ఆగిపోయినా ప్రభుత్వం పట్టిం చుకోక పోవడం దారుణమన్నా రు.మంత్రి ఇక్కడే ఉన్నా రైతుల కష్టాలను గాలికొదిలే శారని, సమస్య చెబితే కలెక్టర్ వద్దకు వెళ్లమనడం బాధ్యతారాహి త్యమని మండిపడ్డారు.ఎల్ నినో వంకతో ఏ పంట వేయ కండి అని మంత్రులు ప్రచారం చేయడంతోనే రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాల్లో పం టలు ఎండిపోయాయి.రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టినా,చేతికి వచ్చే సమయం లో నీరు అందక నిండా మునిగి పోయారు.రాష్ట్రంలో 365 కరు వు మండలాలు ప్రకటించినా ఎలాంటి ఆర్థిక సహాయం అం దించలేదు.మూడో పంట రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టును పట్టించుకో కపోవడం వల్లే నేడు ఈ దుస్థితి తలెత్తింది. పిల్లర్స్ రిపేర్లు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు.తక్షణమే ప్రభుత్వం స్పం దించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని, కరువు మండలాల రైతులకు ఆర్థిక సాయం విడుదల చేయా లని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాం త్ రెడ్డి, అయ్యోరి రాజేష్, సంగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణం 2 లక్షల 50 వేల రూపాయల నిధులు

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామ పద్మశాలి సంఘ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి 2లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయగా అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వై అనూప్ రావు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పద్మశాలి సంఘం సభ్యులకు గ్రామ బీజేపీ నాయకులతో కలిసి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు అభివృద్ధికి సహకరించిన ఎంపీకి పద్మశాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బదుగు భూమేష్ ఉప సర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్ వార్డు మెంబర్ ఆకువత్తిని నిరంజన్ మండల బీజేపీ అధ్యక్షులు పంచిరి విజయ్ జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిల తుకారాం గౌడ్ జిల్లా కార్యదర్శి సుధవేణి మహేష్ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అంబల్ల సుదర్శన్ సీనియర్ నాయకులు సంకు నరేందర్ తోట పెద్ద లింగారెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షులు అంకం బాబులల్లు ఉపాధ్యక్షులు అంకం శ్రీధర్ సంఘ కార్యవర్గ సభ్యులు మహిళలు బీజేపీ నాయకులు శ్రీపతిరెడ్డి చంద్రశేఖర్ అశోక్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్

ధర్మపురి, నవంబర్ 7(వుదయం ప్రతినిధి):



ధర్మపురిలో కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ అమృత్ పథకం కింద రూ.18 కోట్లతో చేపడు తున్న తాగునీటి అభివృద్ధి పనులను బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ నేతృత్వంలో నాయకు లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లా డుతూ ప్రజల సొమ్ముతో చేపడు తున్న పనులు అత్యుత్తమ నా ణ్యతా ప్రమాణాలతో,త్వరిత గతిన పూర్తి కావాలన్నారు. పనుల సమయంలో ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించా రు. నాణ్యతలో రాజీ పడినా, నిర్లక్ష్యం వహించినా బీజేపీ ఆధ్వర్యంలో తీవ్రంగా నిరసిస్తా మని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ,ధర్మపురి బీజే వైఎం పట్టణ అధ్యక్షుడు మండ లోజీ సూరజ్,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమిశెట్టి శివ సాయి, జిల్లా ఓబీసీ కార్యదర్శి పోతంశెట్టి శేఖర్, జిల్లా లేబర్ సెల్ కో కన్వీనర్ కాసారపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి రాగూర్ రాకేష్,సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కాసెట్టి హరీష్,రాచకొం డ సుధీర్ తదితరులు పాల్గొ న్నారు.

ఫోర్‌వే లైన్ భూసేకరణపై రైతులకు అవగాహన

- భూసేకరణ, నష్టపరిహారంపై అధికారుల వివరణ
- రైతుల సందేహాలకు సమాధానాలు.. అన్యాయం జరగకుండా చూస్తామని హామీ



మంథని, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):

మంథని మండలం మల్లెపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అంగులూరు పరిధికి సంబంధించి శ్రీపాద మార్గ్ ఫోర్‌వే లైన్ నిర్మాణానికి చేపట్టనున్న భూసేకరణపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. భూసేకరణ ప్రక్రియ, ప్రభుత్వ నిబంధనలు, రైతులకు అందించే నష్టపరిహారం వివరాలను వెల్లడించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, భూసేకరణలో ఎవరికీ అన్యాయం జరగకుండా నిబంధనల ప్రకారం న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరేష్, తహసీల్దార్, ఆర్ఐ, జీపీవో సతీష్, భూ సర్వే అధికారి రాజశేఖర్, ఉపసర్పంచ్ రాజమల్లు, వార్డు సభ్యులు గువ్వల ప్రశాంత్, కొవ్వూరి శైలజ, పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం రూపకల్పన

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఎమ్మార్పీఎస్ కృతజ్ఞతలు

ధర్మపురి నవంబర్07(వు దయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్ల ప్రక్రి యలో ఎస్సీ వర్గీకరణను కచ్చి తంగా వర్తింపజేసేలా చట్టం రూ పొందించాలని కోరుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఇటీ వల కలిశారు.ఈ అభ్యర్థనపై స్పందించిన మంత్రి వర్గీకరణ అమలుకు ప్రత్యేక చొరవ తీసు కుంటామని హామీ ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. శనివారం స్థానిక ఎస్.హెచ్. గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్ అధ్యక్షతన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మండల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చెం దోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ పదోన్నతులలో ఎస్సీ వర్గీకరణను అమలు చే యడం సామాజిక న్యాయ సా ధనలో ఒక చారిత్రాత్మక ముంద డుగు అని అభి వర్ణించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సుద్దాల నరేష్,ప్రధాన కార్యదర్శి అవు నూరి మల్లేష్, అధికార ప్రతినిధి పారిపెల్లి లక్ష్మణ్, కార్యదర్శి మోతే ప్రభాకర్, సహా కార్యదర్శి కొమ్ము గంగాధర్, సోషల్ మీడి యా ఇంచార్జ్ బరిగెల సాగర్, ఎంఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బత్తిని లక్ష్మీరాజం పాల్గొన్నారు.



అలాగే సీనియర్ నాయకులు పారిపెల్లి రాజమ ల్లయ్య, అరి కిల్ల సతీష్,రాయిళ్ళ రవికుమా ర్, జిల్లపెల్లి లింగయ్య, జిల్లపెల్లి గంగన్న,అవునూరి సత్తయ్య బూరుగుపల్లి గ్రామ శాఖ అధ్య క్షులు అవునూరి తిరుపతి, కమ లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల కార్తీక్, పెద్ద నక్కలాపేట గ్రామ శాఖ నాయకులు జిల్లపెల్లి గంగాధర్, బొల్లరపు రాజేష్, లింగయ్య, ముప్పట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు సీపీ ప్రోత్సాహం!

హ్యాండ్‌మేడ్ వస్తువుల కొనుగోలు

హనుమకొండ క్రైమ్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు, కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత స్టాల్‌ను సందర్శించి, ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, ఎ ఆర్ అడిషనల్ డీసీపీ సురేష్, ఆర్ఐ (అడ్మిన్) సర్తన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ శ్రీధర్ , మల్లికాంబ మనోవికాస కేంద్రం సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



యుఏఈ లో ఉద్యోగ అవకాశాలు

- **టామ్‌కామ్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**
- **నిర్మాణ రంగంలో జనరల్ హెల్పర్స్, షట్టరింగ్ కార్పెంటర్స్, స్టీల్ ఫిక్సర్స్, మేసన్స్ పోస్టుల భర్తీ**

పెద్దపల్లి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ఆధ్వర్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని నిర్మాణాత్మక రంగంలో వివిధ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యు.ఏ.ఈ లో నిర్మాణ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, వేతన వివరాలను ఆయన వెల్లడించారు. సాధారణ సహాయకులు (General Helpers): నెలకు AED 1,050 (సుమారు ₹27,080). ఈ పోస్టుకు ఎలాంటి నైపుణ్య పరీక్ష ఉండదు. షట్టరింగ్ వడ్రంగులు (Shuttering Carpenters): నెలకు AED 1,350 (సుమారు ₹34,830). స్టీల్ ఫిక్సర్లు (Steel Fixers): నెలకు AED 1,350 (సుమారు ₹34,830). మేస్త్రీలు (Masons): నెలకు AED 1,350 (సుమారు ₹34,830).



వర్తించే నిబంధనల ప్రకారం అదనపు బోనస్ కూడా అందించబడు తుందని, ఈ ఉద్యోగాలకు 22 నుండి 42 సంవత్సరాల వయోపరిమితి కలిగిన పురుషులు అర్హులని, ఒప్పంద కాల పరిమితి 2 సంవత్సరాలు ఉంటుందని,ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ ద్వారా ఉచిత విమాన టికెట్, ఉచిత వసతి, రోజుకు 3 పూటలా ఉచిత భోజనం మరియు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు క్రింది హెల్ప్‌లైన్ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

హెల్ప్‌లైన్ / మిస్డ్ కాల్ నెంబర్: 08035524946

కార్యాలయ ఫోన్ నెంబర్: 040-23342040

అధికారిక వెబ్‌సైట్: www.tomcom.telangana.gov.in మరిన్ని వివరాలకు సదరు ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలి : మండల విద్యాధికారి

మల్యాల మండలం నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

మల్యాల మండలం నూకపల్లి ZPHS పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను మండల విద్యాధికారి N. జయ సింహారావు ఆవిష్కరించారు. విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెంచాలి . చెకు ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలని తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలో 8,9, 10 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని వేదిక జిల్లా నాయకులు నకుమల్ల నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. T. శ్రీలత , ఉపాధ్యాయ సంఘ నాయకులు అబ్దుల్ జమీల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి కరేటి పోటీలో హనీ మూడవ స్థానం


కరాటే మాస్టర్ రచ్చ శ్రీను

ఖానాపురం, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కరేటే పోటీల జాతీయస్థాయిలో ఉప్పు హనీ మూడో స్థానం సాధించినట్లు కరాటే మాస్టర్ రచ్చ శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపికల్లో 64 కేజీల విభాగంలో మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ ఉప్పు రాజు కుమార్తె ఉప్పు హనీ జాతీయస్థాయి 3వ స్థానం సాధించడం గర్వ కారణంగా ఉందని కరాటే మాస్టర్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలుపుతూ మూడో స్థానం సాధించిన హనీకి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి



డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, హనుమకొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు మరియు సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాతా శిశు ఆరోగ్యం (MCH): గర్భిణుల ముందస్తు నమోదు, హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. U-WIN పోర్టల్ నమోదు: చిన్నారుల టీకాల వివరాలను తప్పనిసరిగా U-WIN పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఏ ఒక్క చిన్నారీ టీకా తప్పిపోకూడదని తెలిపారు. షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు విస్తృతంగా స్క్రీనింగ్ నిర్వహించి, బాధితులకు ఉచిత నిరంతర వైద్యం అందించాలన్నారు. క్షయ (TB) పరీక్షలు పెంచాలని, HIV/AIDS పై అవగాహన కల్పించాలని మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పనితీరులో వెనుకబడిన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి లోపాలను సరిదిద్దుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణా రావు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ మురళి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోలా రాజేష్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరుకాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్

రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్

జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తండ్రి సంరక్షకుడిని కోల్పోయిన 1వ తరగతి నుంచి పీజీ వరకు చదువుతున్న మున్నూరు కాపు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ హైదరాబాద్ కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కార్యనిర్వహణ అధికారి జి రాజన్న ప్రకటన చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు శనివారం ఆయన జగిత్యాల పట్టణ పటేండ్ల వాడ లో హరి నర్సయ్య పటేల్ పుప్పాల నారాయణ పటేల్ స్మారక భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు ఈ నెల 6 వ తేది నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుండగా డిసెంబర్ 6వ తేదీ వరకు అందజేయవచ్చన్నారు వివరాలకు సెల్ నెంబర్ 9491627404లో సంప్రదించండన్నారు

ప్రతిభా పురస్కారాలు

పరీక్షల్లో మెరిట్ సాధించిన మున్నూరు కాపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకుంటే ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కార్యనిర్వహన అధికారి రాజన్న ప్రకటించినట్లు సమాచారం కోసం తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు 2025-2026 విద్యా సంవత్సరంలో ఎస్ ఎస్ సీ నుంచి పీ జీ వరకు మెడిసిన్ ఇంజనీరింగ్ ఫార్మసీ తదితర ప్రొఫెషనల్ కోర్సుల్లో 80 శాతానికి పైగా మార్కులతో పాస్ అయిన విద్యార్థులు అర్హులు దరఖాస్తు ఫారంను మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకో వచ్చని,వివరాలకు ఫోన్ నెంబర్. 040-24658160 లో సంప్రదించండని హరి అశోక్ కుమార్ మున్నూరు కాపు విద్యార్థులకు సమాచారం కోసం తెలిపారు



రాష్ట్ర వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు ప్రమాణ స్వీకారం

నర్సింగరావు ను ప్రెస్ క్లబ్ తరపున శాలువా తో సత్కారించి అభినందనలు తెలిపిన పాత్రికేయులు

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు శనివారం హైదరాబాద్‌లోని మైత్రీవనంలో మంత్రుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు అనంతరం హకీంపేటలోని కన్వెన్షన్ హాల్‌లో జువ్వాడి నర్సింగరావు గౌరవార్థం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈకార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పాత్రికేయులు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు వెలమ సంఘం ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ తో పాటు పాత్రికేయులు గోడికే రాజు సాల్వాజీ రాజా రమేష్ సాజిద్ ఆలీ గజం శంకర్ చెట్పల్లి లక్ష్మణ్ ఇందూరి నరేష్ పిన్నంశెట్టి శ్రీధర్ జువ్వాజి గంగాధర్ తదితరులు జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ తరపున ఆయనకు శాలువా కప్పి సన్మానించిన అనంతరం జువ్వాడి నర్సింగరావు చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు రాష్ట్ర స్థాయిలో వెలమ కార్పొరేషన్‌కు తొలి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన పదవీకాలంలో కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందాలని అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

- **నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు మరో అవకాశం**
- **అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**
- **వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 7.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ ఐ ఆర్-2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు నవంబర్ 21వ తేదీ వరకు ఫారాలు సమర్పించవచ్చని వెల్లడించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియపై సమీక్షించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న అర్హులైన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి ఫారాలు అందించాలని, పోలింగ్ కేంద్రాల వారీగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద ఓటర్ల వివరాలను కారణాలతో సహా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈ సి ఐ నెట్ యాప్ ద్వారా కూడా ఫారాలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, వై.వి. గణేష్, డీఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీఓ, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



నవాబ్‌పేటలో కార్డన్ అండ్ సెర్చ్

- **25 వాహనాలకు జరిమానా**
- **5 లీటర్ల గుడుంబా స్వాధీనం ఒకరిపై కేసు**

చిట్యాల:నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

చిట్యాల మండలం పరిధిలోని నవాబ్‌పేట గ్రామంలో చిట్యాల సీఐ వై. సతీష్ ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా పోలీసు బృందాలు ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి.ఈ తనిఖీలలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని, నిబంధనలు ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. అలాగే గ్రామానికి చెందిన అనగాని విజయ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 5 లీటర్ల నాటుసారాను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారని, ఆమెపై కేసు నమోదు చేశారు అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంట సమయం (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదని, ఆ సమయంలో బాధితులకు తక్షణ ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం రాహత్' పథకం గురించి తెలియజేస్తూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వ్యక్తులకు ప్రభుత్వ పరంగా రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు.అలాగే ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, నూతన నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలకు యువత బానిసై చెడు మార్గాల వైపు వెళ్లవద్దని హితవు పలికారు. సోషల్ మీడియాలో అనవసరమైన, విద్వేషపూరితమైన లేదా ఆధారాలు లేని పోస్టులను పెట్టవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు.గ్రామంలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, చిట్యాల ఎస్సై-2 ఓంపాల్ తోపాటు సుమారు 70 మంది గ్రామ ప్రజలు, 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





కూలీలకు ప్రతిరోజు రూ.308 అందే విధంగా పనిచేయించాలి

- **రైతు వేదికలో మేట్లకు శిక్షణ కూలీలకు అవగాహన**
- **మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత**

ఖానాపురం, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

విబిజిరాం పథకంలో పనిచేసే కూలీలకు ప్రతిరోజు 308 రూపాయలు పడే విధంగా కూలీలతో మెట్లు పనిచేయించాలని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మెట్లకు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మేట్లకు శిక్షణ కూలీలకు అవగాహన స్మార్ట్ ఫోన్ లో నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, ఈసీ అరుణ్ కుమార్, టిఏలు, మెట్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే ను వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ జిల్లా నవంబర్ 7 వుదయం జిల్లా ప్రతినిధి

జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వేను ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్ష్యం లోపు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ప్రభుత్వ, లైసెన్సుడు సర్వేయర్లను ఆదేశించారు జిల్లా కలెక్టర్. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్ సర్వేయర్ శ్రీనివాసులు తో కలిసి రీ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న (23) గ్రామాల రీ సర్వే మొదటి దశ లో మహబూబాబాద్, కురవి, బయ్యారం, గార్ల, డోర్నకల్, నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రం, గూడూరు, దంతాలపల్లి, పెద్ద వంగర (11) గ్రామాలు, రెండవ దశలో మహబూబాబాద్, కురవి, బయ్యారం, గార్ల, డోర్నకల్, నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రం, గూడూరు, దంతాలపల్లి, పెద్ద వంగర, మరిపెడ, ఇనుగుర్తి, (12) గ్రామాలలో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న రీ సర్వే ను ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం లక్ష్యంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ల్యాండ్ సర్వే ఇన్స్పెక్టర్లు , సురేందర్, సర్వేయర్లు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ



ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి, సొసైటీ చైర్ పర్సన్ వల్లే

ఖానాపురం, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి);

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మంచే బాలరాజు ఇటీవలే అనుమానస్పదంగా మృతి చెందగా మృతిని చిత్రపటానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తే మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్, నునావత్ మోహన్, నవీన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్రీను, సొసైటీ పర్సన్స్ శివరాత్రి వెంకన్న, జటంగి నాగరాజ్, మాజీ సర్పంచ్ భూక్య నరసింహ, మండల సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, నాయకులు ఆబోతు రవికుమార్, వేల్పుల కృష్ణ, ఎస్.కె మహబూబ్ పాషా, వల్లెపు సాయిలు, ఎస్.కె యాకూబ్ పాషా, పోలు శ్రీను, కరీం పాషా, వేల్పుల యాకన్న, ఓర్సు సంపత్, వల్లేపు కృష్ణ, శివరాత్రి యాకయ్య, ఎస్ కే సైదులు, ఓర్సు శేఖర్, వల్లేపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాలరాజు యాదవ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

హత్య కోణంతో సహా అన్ని అంశాలపై దర్యాప్తు చేయాలి. ఆబోతు రాజు యాదవ్

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 7.

నర్సంపేట డివిజన్ ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మంచే బాలరాజు యాదవ్ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. బాలరాజు మృతిని ఉచ్చులో చిక్కుకుని జరిగిన ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, హత్య కోణంతో సహా అన్ని అంశాలపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరారు. ఘటనాస్థలంలోని ఆధారాలు, విద్యుత్ తీగలు, ఉచ్చులు, పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలను శాస్త్రీయంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని అన్నారు. నేరం రుజువైన వారెవరైనా కఠినంగా శిక్షించాలని, కేసును ఏకపక్షంగా ముగించే ప్రయత్నం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయపోరాటం కొనసాగిస్తామని ఆబోతు రాజు యాదవ్ స్పష్టం చేశారు.



పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని అశోక కాంప్లెక్స్‌లో ఉన్న నవచేతన బుక్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.. పుస్తకం మనిషికి మంచి నేస్తమని, జీవితాంతం జ్ఞానాన్ని అందించే గొప్ప సంపద అని అన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందడంతో పాటు సమాజం పట్ల అవగాహన, జీవితాన్ని చూసే దృక్పథం మెరుగుపడుతాయని పేర్కొన్నారు. నేటి డిజిటల్ యుగంలో సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావం పెరుగుతున్నప్పటికీ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. పుస్తకాలు కేవలం సమాచారాన్ని అందించడమే కాకుండా మనిషిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదివే అలవాటును నేర్పించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సూచించారు. ఇలాంటి పుస్తక ప్రదర్శనలు పాఠకుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు రచయితలు, సాహితీవేత్తలు, పాఠకులకు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నవచేతన బుక్ హౌస్ నిర్వాహకులను అభినందిస్తూ, పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించి, పలు రకాల పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించి, నచ్చిన పలు పుస్తకాలను స్వయంగా కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు, గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, వేణుమాధవ్, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వడ్లకొండ లో ఇంకుడు గుంత నిర్మాణానికి శంకుస్థాపన

గ్రామ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి

పర్వతగిరి , నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా నిర్మాణానికి సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి నుండి వచ్చే మురుగు నీటిని రోడ్లపైకి మరియు వృధాగా పోనీయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, అదే సమయంలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి పంచాయతీ కార్యదర్శి వి వాణి, వార్డు సభ్యులు వల్లందాసు రాజు , నరకుడు సాంబరాజు , సింగారబోయిన సంధ్య , ఊరుగొండ సతీష్ కుమార్ , కారోబార్ చింతకాయల రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ నరకుడు రజిత , డెక్క కుమారస్వామి , సింగారబోయిన రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

ప్రతి గ్రామానికి కరువు నిధులు విడుదల చేయాలి.. బీఆర్ఎస్ డిమాండ్

మునగాల, నవంబర్ 7 (వుదయం):



రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుందే తప్ప, ప్రత్యేక నిధులు విడుదల చేసి రైతులను, ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ విమర్శించారు. శనివారం మునగాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఏర్పడిన కరువని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, సాగునీటి ఇబ్బందులు, పంటల నష్టాలతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే కరువు మండలాల్లోని ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున, వాణిజ్య పంటలు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే వి.బి.జి. రామ్‌జీ ఉపాధి హామీ పథకం కింద కరువు మండలాల్లో ప్రతి కూలీకి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజుకు రూ.500 కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని కరువు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, మునగాల పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ కోళ్ల ఉపేందర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్పీ రామయ్య, గడ్డం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎన్ టివి కెమెరామెన్ సతీమణికి టి జె ఎఫ్ జర్నలిస్టుల పరామర్శ

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 7:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ టీవీ సీనియర్ కెమెరామెన్ వద్దే పృధ్వి సతీమణి వద్దే చైతన్య ఇటీవల ఖమ్మం బైపాస్ రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు లతో కూడిన జర్నలిస్టుల బృందం శనివారం చైతన్యను పరామర్శించారు. ఖమ్మం కరుణగిరి సమీపంలోని సప్తగిరి లో నివాసం ఉంటున్న వద్దే పృధ్వి ఇంటికి వెళ్లి చైతన్యను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరునుbపృధ్వి ని అడిగి తెలుసుకున్నారు. టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జర్నలిస్టు యూనియన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్ ,వనం నాగయ్య, కలువకోలను హరీష్ రాజ్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, కె.వి.సతీష్ , నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, సుధాకర్, హైమాద్, మోహన్, శివకృష్ణ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో ముగ్గురు దొంగలు అరెస్ట్ , రాత్రి దొంగలకు పోలీసుల షాక్

- ముగ్గురి ఆటకట్టు!
- 10 దొంగతనం కేసుల ఛేదన.. రూ.27.51 లక్షల సొత్తు స్వాధీనం
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఇల్లందు నవంబర్ 7 (వుదయం)



ఎవరు లేని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఇల్లందు పోలీసులు అరెస్టు చేసి. వారి నుంచి మొత్తం రూ.27.51 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. ఇల్లందు పట్టణ పరిధిలో గత కొంతకాలంగా జరుగుతున్న వరుస ఇళ్ల దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు . ఈ క్రమంలో దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నా మన్నారు. విచారణలో భాగంగా ఇల్లందు, జెకె కాలనీ , సుభాష్ నగర్, ఆజాద్ నగర్, వెంగల్ రావు నగర్ తదితర ప్రాంతాల్లో మొత్తం 10 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో లోడ్ విశాల్ కుమార్ (24), గౌతమ్ లోధ్ (26), కోరి కల్యాణ్ (20) ఉన్నారు. వీరు ఇల్లందులోని 14వ, 15వ నంబర్ బస్తీలకు చెందినవారిగా పోలీసులు వెల్లడించారు. అరెస్ట్ అయిన ఇద్దరిలో పీజీ చదివినట్లు ఈజీ మనీకి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడ్డట్టు పేర్కొన్నారు. నిందితుల నుంచి బంగారం 165 గ్రాములు, దీని విలువ సుమారు రూ.23.10 లక్షలు, వెండి 2 కిలోల 205 గ్రాములు, దీని విలువ సుమారు రూ.4.41 లక్షలుగా తెలిపారు . వీటితో పాటు ఒక ల్యాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.27,51,000గా వెల్లడించారు. పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అంతేకాకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును చేదించడంలో క్రైమ్ కానిస్టేబుల్ రవికుమార్ చేసిన కృషికి గాను రివార్డు అందజేశారు. సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. ప్రెస్ మీట్ లో డిఎస్పి వెంకన్న బాబు. సీఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు ఉమ,కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లా, వుదయం ప్రతినిధి




నేటి సమాజంలో పిల్లలు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువ సమయం కేటాయిస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆలోచనలు పెంపొందించడంతో పాటు, వారిని క్రీడల వైపు ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్ ఎస్పీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్ పి శరత్ చంద్ర పవర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ పోటీలో విజయం సాధించిన ఎస్పీ జట్టుకు ట్రోఫీ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధుల్లో నిత్యం ఎంతో బిజీగా ఉండే అధికారులు తమలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు మంచి అవకాశమని అన్నారు. రోజువారీ విధులతో పాటు, అప్పుడప్పుడు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెరుగుతాయని , ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు విద్యార్థులు, పిల్లలకు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ స్నేహపూర్వక మ్యాచ్ నిర్వహించినట్లు చెప్పారు. పిల్లల ఆలోచనా విధానం ఆరోగ్యకరంగా ఉండాలంటే వారిని క్రీడల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో మంచి సందేశం తీసుకెళ్లేందుకు, పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు తమ వంతు సహకారంగా ఈ మ్యాచ్ నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. 12 ఓవర్ల కు జరిగిన ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కు జిల్లా కలెక్టర్ టాస్ వేయగా ఎస్ పి జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్లు ఇరు జట్లకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, స్వయంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి మాచ్ ను ప్రారంభించి క్రీడాకారులలో స్ఫూర్తిని నింపారు. అనంతరం జరిగిన మ్యాచ్ లో ఎస్పీ జట్టు 118 పరుగులు సాధించి విజయం సాధించగా, కలెక్టర్ జట్టు 107 పరుగులతో రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా బెస్ట్ బౌలర్‌గా ఇరుగు రవి, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా శ్రీరామ్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హరిబాబు ట్రోఫీ లు అందుకున్నారు. విజయం సాధించిన ఎస్పీ జట్టుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని స్నేహపూర్వక క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ,స్థానిక కార్పొరేటర్ సుభాష్ లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ నిధులు 1,80,000 రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక కార్పొరేటర్ సుభాష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పద్మ బాబుగౌడ్, చీఫ్ మేనేజర్ శ్రీరాములు ఎస్బిఐ కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ ఆర్ సౌమిత,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు .వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, కామెంటేటర్ గిరిబాబు, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు

గోదావరి-కృష్ణా నదుల అనుసంధానమే నల్గొండ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

- డిండికి ఏదుల నుంచి నీళ్లు తేవడం సాధ్యం కాదు
- కాళేశ్వరం అదనపు టీఎంసీతో బస్వాపూర్ మీదుగా నీటిని తరలించాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



ఉమ్మడి నల్గొండ జిల్లా నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. డిండి రిజర్వాయర్‌కు ఏదుల నుంచి నీటిని తరలిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఏదులకే రెండు టీఎంసీల నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో అక్కడి నుంచి డిండికి ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. శనివారం డిండి రిజర్వాయర్ వద్ద నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆమె నీటి తరలింపునకు సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించారు. శ్రీశైలం నుంచి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీటిని తీసుకునే పరిస్థితి లేదని, నీటిని తీసుకునే స్థాయిని 800 అడుగుల నుంచి 820 అడుగులకు పెంచడం కూడా సమస్యగా మారిందని కవిత పేర్కొన్నారు. ఎల్లూరు పంపుహౌస్ డిజైన్‌ను ఓపెన్ కట్ నుంచి అండర్‌గ్రౌండ్‌కు మార్చడం వల్ల అప్రోచ్ చానల్ 140 మీటర్ల నుంచి 50 మీటర్లకు తగ్గిపోయిందన్నారు. అక్కడ చేపట్టిన బ్లాస్టింగ్‌ల కారణంగా కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక పంపు పేలిపోయిందని ఆరోపించారు. ఇప్పటికే దెబ్బతిన్న పంపును పునరుద్ధరించకుండా మరో పంపుహౌస్ నిర్మాణం చేపడితే కల్వకుర్తి, పాలమూరు పంపుహౌస్‌లకు ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు.

ఏ ప్రాతిపదికన ఏదులను సోర్స్ పాయింట్‌గా నిర్ణయించారు?

డిండికి ఏదుల నుంచి నీటిని తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దానికి సంబంధించిన సర్వేలు, సాంకేతిక నివేదికలు, జీవో వివరాలు వెల్లడించాలని కవిత డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిసార్లు సర్వేలు చేసినా సోర్స్ పాయింట్‌ను గుర్తించలేకపోయిందని గుర్తుచేశారు. అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రాతిపదికన ఏదులను మూల వనరుగా ప్రకటించిందని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తగినంత నీరు లేని పరిస్థితుల్లో డిండికి నీటిని ఎలా తరలిస్తారని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్టుల విషయంలో తప్పిదాలు చేసిందని, ఆనాటి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నందుకు క్షమించాలని కోరారు.

బస్వాపూర్ మీదుగా నీటి తరలింపే మార్గం

కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసీ నీటిని బస్వాపూర్ రిజర్వాయర్ మీదుగా డిండి ఎత్తిపోతలకు తరలించడమే సరైన పరిష్కారమని కవిత వివరించారు. బస్వాపూర్ రిజర్వాయర్ పనులు ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను పూర్తి చేస్తే డిండికి నీటిని తరలించడం సులభమవుతుందని చెప్పారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని తీసుకునే అవకాశాలున్నాయని, ఉల్పరకు కూడా బస్వాపూర్ నుంచి నీటిని అందించవచ్చన్నారు. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు అనుసంధానం చేయడం ద్వారా నల్గొండ జిల్లాలోని సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం వద్ద చేపట్టాలని, పోలవరం వద్ద చేపట్టే ప్రతిపాదనకు అంగీకరించబోమని స్పష్టం చేశారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని కవిత విమర్శించారు. బస్వాపూర్ పనులను పూర్తి చేయకుండా గంధమల్ల ప్రాజెక్టు పనులు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. ముందుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. మేడిగడ్డ వద్ద కన్నెపల్లి పంపుహౌస్‌ను వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, దానిని పక్కనపెట్టి తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఏటా గోదావరి నుంచి సుమారు 3,500 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఆ నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

నల్గొండలో చిన్న రిజర్వాయర్లు నిర్మిస్తాం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య మళ్లీ తెరపైకి రావడం ఆందోళన కలిగిస్తోందని కవిత అన్నారు. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కనీసం 40 ఏళ్లపాటు ఈ ప్రాంత భూములు నదీ జలాలతో తడవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఏర్పడి 13 ఏళ్లు గడుస్తున్నా ఈ సమస్యపై తగిన దృష్టి సారించలేదని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే నల్గొండ జిల్లాలో చిన్న చిన్న రిజర్వాయర్లను నిర్మించి నీటి సమస్యకు పరిష్కారం చూపుతామని ప్రకటించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తమ శాఖల పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.

రేసుగుర్రం అనుకుంటే కీలుగుర్రంగా మారారు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రేసుగుర్రంగా భావిస్తే ఆయన కీలుగుర్రంగా మారిపోయారని కవిత ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కరువు పరిస్థితుల్లో పంటలు వేయవద్దని చెబుతున్న ప్రభుత్వం రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పంటలు వేయని రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు.

బీఆర్ఎస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా మారింది

ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా మిగిలిపోయిందని కవిత విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడటంతో పాటు వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తున్నది తెలంగాణ రక్షణ సేన మాత్రమేనన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే తమ పార్టీ అభ్యర్థులకు పట్టభద్రులు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

నల్లగొండలో ఏఐకేఎస్ జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపు
- రామన్నపేటలో బైక్ ర్యాలీ నిర్వహణ



నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతుల హక్కుల సాధన కోసం అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15న నల్లగొండలో నిర్వహించనున్న 36వ జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంటలకు మద్దతు ధరల చట్టబద్ధత కల్పించాలని, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసే జాతీయ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో నల్లగొండకు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, తొలుపునూరి శ్రీనివాస్, నీల అయిలయ్య, గంటెపాక శివకుమార్, మేడి ముకుంద, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహ, అవనగంటి నగేష్, తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు, మెట్టు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

వంగాల నరసింహారెడ్డి చిత్రపటానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్‌రెడ్డి తండ్రి వంగాల నరసింహారెడ్డి ఇటీవల మృతి చెందగా, శనివారం నార్కట్‌పల్లి మండలం బాజకుంట గ్రామంలోని ఆయన స్వగృహంలో దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, ఏదుళ్ల మధుసూదన్ రెడ్డి, రేగట్ట లింగస్వామి గౌడ్, మారం గోనారెడ్డి, కృష్ణారెడ్డి, దోనాల నాగార్జునరెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగాల నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సన్ షైన్ స్కూల్‌లో అలరించిన దీపావళి వేడుకలు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక: కరస్పాండెంట్ కోడి వెంకన్న

చండూరు, నవంబర్ 7 (వుదయం):



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో దీపావళి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు దివ్యదీపతోరణాల దివ్యకాంతి, దీపావళి పండుగ ప్రాముఖ్యత, దాని విశిష్టత మరియు పండుగ వెనుక ఉన్న పౌరాణిక విశేషాలను ఉపాధ్యాయులు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ.. దీపావళి పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. "చీకటి నుంచి వెలుతురులోకి పయనించడమే జీవితం. విద్యార్థులు కూడా అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, క్రమశిక్షణ, పట్టుదలతో కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ వినయ్, తెలుగు ఉపాధ్యాయుడు రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా నిండాలి

రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



హైదరాబాద్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీకటిని పారద్రోలి వెలుగులను నింపే దీపావళి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి సంకేతంగా దీపావళిని జరుపుకుంటామని తెలిపారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల ని, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో గ్రామాలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దీపావళి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.



బెల్ట్‌షాప్‌లు నడిపితే జైలుకే: నాంపల్లి సీఐ రాజు

- 22 మంది నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక
- ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పన బైండోవర్

మర్రిగూడ, నవంబర్ 7 (వుదయం):

గ్రామాల్లో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నాంపల్లి సీఐ డి.రాజు, మర్రిగూడ ఎస్సై బి.రాంబాబు హెచ్చరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది బెల్ట్‌షాప్ నిర్వాహకులను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తే ఊరుకునేది లేదన్నారు. మళ్లీ బెల్ట్‌షాపులు తెరిచినా లేదా మద్యం అమ్మకాలు జరిపినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. కౌన్సెలింగ్ అనంతరం అక్రమ విక్రయాలకు పాల్పడబోమని హామీ ఇస్తూ, 22 మంది నిర్వాహకులను ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున పూచీకత్తుపై తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఎదుట బైండోవర్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డుకు వడ్డేపల్లి వెంకటేష్ ఎంపిక

నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన దళితరత్న యువజన సంఘం అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటేష్ ప్రతిష్ఠాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు–2026కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని జాతీయ అవార్డు ఎంపిక కమిటీ ప్రకటించింది. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అవార్డు సెలక్షన్ కమిటీ జాతీయ చైర్మన్, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ వెంకటేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహించడంతోపాటు సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటున్న ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఏటా ఈ అవార్డును అందజేస్తోందని తెలిపారు. ఈ నెల 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల సందర్భంగా అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు టేకి రాజశేఖర్, కనుకుంట్ల విజయ్‌కుమార్, అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడు బి. భాస్కర్ పాల్గొన్నారు.

దీపావళి సంబరాలకు సిద్ధం కండి.. తేజశ్రీ క్రాకర్స్‌లో టపాకాయలు

హోల్ సేల్ ధరకే లభించును షాపు యజమాని పిల్లి శివకుమార్

నల్గొండ జిల్లా నవంబర్ 07వుదయం ప్రతినిధి



దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు తేజశ్రీ క్రాకర్స్ ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. నల్లగొండలోని నాగార్జున కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన తేజశ్రీ క్రాకర్స్ దీపాలు, టపాకాయల విక్రయ కేంద్రం షాప్ నంబర్–2లో అన్ని రకాల టపాసులను హోల్‌సేల్ ధరకే విక్రయిస్తున్నారు. వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను కూడా అందిస్తున్నారు. రూ.1,000 విలువైన గన్ కొనుగోలుపై రెండు ఉచితంగా, 12 షాట్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించారు. దీపావళి పండుగకు అవసరమైన వివిధ రకాల టపాసులు, దీపాలు ఒకే చోట అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన టపాసులను అందుబాటు ధరల్లో కొనుగోలు చేసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. టపాసుల కొనుగోలు సమయంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, పిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చనివ్వాలని సూచిస్తున్నారు.

నల్గొండ లో ఘనంగా 40 బ్రాండ్ ప్రారంభోత్సవం

- క్వాలిటీ వాచెస్ బ్యాగ్స్, టీ షర్ట్స్, ఫ్యాంట్స్
- పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి



నల్గొండ పట్టణ కేంద్రంలో ఎల్ పి టి మార్కెట్ అత్యాధునిక స్టైలిష్ లుక్ తో యువతను ఆకట్టుకునే విధంగా 40 బ్రాండ్ షాపును యువత పెద్ద ఎత్తున వచ్చి అందమైన క్వాలిటీ వాచెస్ బ్యాగ్స్, టీ షర్ట్స్, ఫ్యాంట్స్, కొనుగోలు చేయాలని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నల్గొండలో ఎల్పీటి మార్కెట్లో ఏర్పాటుచేసిన 40 బ్రాండ్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిరాకులు జాకటి పృథ్వీరాజ్ వారిని సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్ అబ్బగోని రమేష్, అల్లి సుభాష్, శ్రీనివాస్, మామిడి కార్తీక్, గోలి నాగరాజు, డేవిడ్, సైదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ స్కౌట్స్ & గైడ్స్ ఫ్లాగ్ డే

నల్గొండ జిల్లా, వుదయం ప్రతినిధి



కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ యందు శ్రీ బి చంద్రశేఖర్ IAS జిల్లా కలెక్టర్& ప్రెసిడెంట్ BSG 76వ భారత్ స్కౌట్స్ & గైడ్స్ ఫ్లాగ్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ గారికి జిల్లా సెక్రెటరీ చేతుల మీదుగా స్కార్ఫ్ వేసి స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులకు స్కౌట్ ప్రామిస్ చేయించడం జరిగింది. క్రమశిక్షణ & ధైర్య సాహసాలు పెంపొందించుకోవడానికి విద్యార్థులు భారత్ స్కౌట్స్ & గైడ్స్ సమస్త యందు చేరి బావి భారత పౌరులు గా తీర్చిదిద్దడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇ. కరుణాకర్ జిల్లా సెక్రెటరీ BSG నల్గొండ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సురేష్ గుప్తా పర్యావరణ ప్రేమికుడు , గైడ్ కెప్టెన్ సుజాత, స్కౌట్ మాస్టర్ శీను నాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్. విమల సెంట్ అల్ఫెన్సెస్ హై స్కూల్ స్కౌట్ విద్యార్థులు, KGBV కట్టంగూర్ గైడ్స్ విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ.65 లక్షల అప్పుకు రూ.2.35 కోట్లు గుంజినా ఆగని బెదిరింపులు

పాల్వాయి శ్రవణ్‌రెడ్డిపై కుట్ర.. పురుగుల మందు డబ్బాతో డ్రామాలు!

చండూరు, నవంబర్ 7 (వుదయం):



మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో శనివారం సాయంత్రం డబ్బుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. తనకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలంటూ బంగారుగడ్డ గ్రామానికి చెందిన బోయపల్లి స్వామి అనే వ్యక్తి, పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డి ఇంటి వద్దకు పురుగుల మందు డబ్బాతో వచ్చి ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్‌చల్ చేశాడు. శనివారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్యలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.ఈ ఘటనపై పాల్వాయి శ్రవణ్‌రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించి బోయపల్లి స్వామి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. స్వామి తన వద్ద తీసుకున్న అసలు అప్పు రూ.65 లక్షలు మాత్రమేనని, దానికి ఐదు రూపాయల వడ్డీతో కలిపి ఇప్పటికే విడతలవారీగా రూ.85 లక్షల నగదు ముట్టజెప్పామని తెలిపారు. ఇందులో మొదటి విడతగా రూ.45 లక్షలు, రెండో విడతగా రూ.23 లక్షలు అందించామని, నగదుతో పాటు నాలుగు ఎకరాల అత్యంత విలువైన భూమిని కూడా స్వామి పేరుపైనే రిజిస్ట్రేషన్ చేశామని వెల్లడించారు. అన్ని లెక్కలూ కలిపితే ఇప్పటివరకు నగదు, భూమి రూపంలో ఏకంగా రూ.2 కోట్ల 35 లక్షల విలువైన చెల్లింపులు పూర్తయ్యాయని విస్పష్ట ఆధారాలతో తెలిపారు.అంతేకాకుండా, ఈ వ్యవహారంపై సుమారు 15 రోజుల క్రితమే చండూరు మాజీ సర్పంచ్ సమక్షంలో పెద్దమనుషుల మధ్య స్పష్టమైన సెటిల్మెంట్ కూడా జరిగిందని శ్రవణ్‌రెడ్డి వద్ద పనిచేస్తున్న శ్రీనివాసులు పేర్కొన్నారు. రూ.65 లక్షలకు ఏకంగా రెండుకోట్లకు పైగా ముట్టజెప్పినప్పటికీ, ఉద్దేశపూర్వకంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కేవలం రాజకీయ కక్షతోనే స్వామితో ఇలాంటి నాటకాలు ఆడపిస్తున్నారని శ్రవణ్‌రెడ్డి మండిపడ్డారు. తమ వద్ద ప్రతి చెల్లింపునకు సంబంధించిన పూర్తి ఆధారాలు, రసీదులు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రవణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు



పర్వతగిరి , నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): నవంబర్ 7న పర్వతగిరిలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. దీపావళి అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞానకాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని అందిస్తుందని ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబ సభ్యులంతా పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

అశోక్ నేత్రదానంతో ఇద్దరికి చూపు లభ్యం

చెన్నారావుపేట నవంబర్ 7. (వుదయం ప్రతినిధి) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ 68 ఏళ్ల వయసులో బైకు ప్రమాదంలో కిందపడిపోయి, ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 29/10/2026న మృతిచెందారు. ఆయన మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న కుమారులు వంశీకృష్ణ, శివకృష్ణ, భార్య సుజాత, కుటుంబ సభ్యులు అదే రోజు నేత్రదానానికి ముందుకొచ్చారు. కుటుంబ సభ్యుల నిర్ణయంతో కార్నియాలను సేకరించారు. నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఏర్పడింది. అశోక్ దశదిన కార్యక్రమం అనంతరం ఆయన ఇంటి వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. సభలో కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందన పత్రం అందజేశారు. వక్తలు అశోక్ వ్యవసాయం, రైస్‌మిల్ వ్యాపారం చేస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తించారని తెలిపారు. ఉప్పరపల్లి సర్పంచ్‌గా అశోక్ గ్రామ నడిబొడ్డున పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించి, ట్యాంకుల ద్వారా ప్రతి కుటుంబానికీ నీటి సరఫరా కల్పించారు. రైతుల కోసం 1/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మంజూరు చేయించి చుట్టుపక్కల గ్రామాల రైతులకు తోడ్పడ్డారని వక్తలు పేర్కొన్నారు. హైస్కూల్‌ను తొమ్మిది, పది తరగతులకు అప్‌గ్రేడ్ చేసేందుకు విరాళాలు సేకరించి ప్రభుత్వానికి చెల్లించారు. గ్రామంలో పశువైద్యశాల మంజూరుకు హైదరాబాద్ చుట్టూ తిరిగారు. ప్రజలను ఒప్పించి రహదారులను వెడల్పు చేయించారు. జీడిగడ్డ తండా, చావుతిగడ్డ తండాలను మోడల్ తండాలుగా తీర్చిదిద్దడంతో పాటు బీసీ కాలనీలు నిర్మించి ఇళ్ల నిర్మాణానికి సహకరించారు. అశోక్ జీవించి ఉన్నప్పుడు గ్రామాభివృద్ధికి పనిచేసి, మరణానంతరం నేత్రదానం ద్వారా మరో సేవ చేశారని వక్తలు కొనియాడారు. మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపు కల్పిద్దామని, నేత్ర వైద్య విద్యకు తోడ్పడి సామాజిక బాధ్యత నెరవేర్చుకుందామని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్



వరంగల్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. వివరాలకు 8790548706, 9490133650 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అశోక్‌నగర్ శివారులో పాకాల సరస్సులో తల్లి ఇద్దరు కూతుళ్లు మృతి

ఖానాపురం, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలం అశోక్‌నగర్ శివారులో పాకాల సరస్సులో దూకి తల్లి, ఇద్దరు కుమార్తెలు శనివారం మృతి చెందారు. మృతులను గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన ఈరెల్లి మమత (30), హరిని (6), హారిక (4)గా పోలీసులు గుర్తించారు. కుటుంబ కలహాలే ఘటనకు కారణమై ఉండొచ్చని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. మమత భర్త సుమన్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు సమాచారం. మమత, సుమన్ ఒకే గ్రామానికి చెందినవారని, కులాంతర వివాహం చేసుకున్నారని కూడా తెలిసింది. సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, దుగ్గొండి సీఐ శంకరయ్య, స్థానిక ఎస్ఐ జి. రామ్మోహన్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్ఐ జి. రామ్మోహన్ తెలిపారు. కుటుంబ కలహాలు, భర్తకు మరో మహిళతో ఉన్నట్లు చెబుతున్న సంబంధం ఘటనకు దారితీశాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.



గొల్లకురుమల హామీల అమలు డిమాండ్



చెన్నారావుపేట నవంబర్. 7. (వుదయం ప్రతినిధి) జి ఎం పి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సర్వే నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో గొల్లకురుమలకు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మధుకర్ డిమాండ్ చేశారు. గొల్లకురుమలను ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మధుకర్ విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిదారులకు రూ.2 లక్షల నగదు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఆ హామీ అమలుకు నేటికీ చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. గొర్రెలు మేపుతూ ప్రమాదవశాత్తు మరణించే కాపరుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని కూడా విస్మరించిందని సమావేశంలో తెలిపారు. వృత్తిలో ఎదురయ్యే ప్రమాదాల ప్రభావం కుటుంబాలపై పడుతున్నప్పటికీ పరిహారం అందలేదన్న అంశాన్ని సంఘం ప్రస్తావించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్య పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న గొల్లకురుమ యువతకు రూ.50 లక్షలతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని మధుకర్ కోరారు. ఈ చర్యతో యువతకు వృత్తి ఆధారిత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత, చేనేత కార్మికులకు అందుతున్న విధంగానే 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు నెలవారీ పింఛన్ ఇవ్వాలని ఆయన కోరారు. ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయడంతోపాటు ప్రతి గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూగజీవాలకు అవసరమైన మందులను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని సంఘం కోరింది. గొల్లకురుమల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధం కావాలని మధుకర్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికైనా అమలు చేయాలని, లేకపోతే తగిన గుణపాఠం తప్పదని మధుకర్ హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మత్తుర్తి అన్వేష్, జి ఎం పి ఎస్ జిల్లా కమిటీ సభ్యులు బోయిని రాజు, కుక్కల సతీష్, లెంకలపల్లి రాజు, గుండు బాలకృష్ణ, లంకలపల్లి కరుణాకర్, కుక్కల రాజు, కసరబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద నవంబర్ 7న ఘటన

రసాయన నీటితో గేదె మృతి

గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలో వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ పరిశ్రమకు చెందిన రసాయన వ్యర్థజలాలు తాగిన గేదె మృతి చెందిందని గ్రామస్తులు నవంబర్ 7న ఆరోపించారు. మేత కోసం వెళ్లిన గేదె పరిశ్రమకు చెందిన కలుషిత రసాయన నీరు తాగిన తర్వాత చనిపోయిందని వారు తెలిపారు. గేదె మృతికి పరిశ్రమ వ్యర్థజలాలే కారణమని గ్రామస్తుల ఆరోపణగా ఉంది. ఈ ఘటనతో బొంతపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన గేదెను పరిశ్రమ ప్రధాన గేటు ముందు ఉంచి ఆందోళనకు దిగారు. రసాయన వ్యర్థజలాల ప్రభావంతో గేదె మృతి చెందిందన్న ఆరోపణపై గ్రామస్తులు



పరిశ్రమ ఎదుట నిరసన చేపట్టారు. మేతకు వెళ్లిన పశువు పరిశ్రమకు చెందిన నీరు తాగిన అనంతరం మృతి చెందిందని గ్రామస్తుల వాదన. పరిశ్రమ ప్రధాన గేటు వద్ద మృతదేహాన్ని ఉంచడం ఆందోళనలో కీలక చర్యగా నిలిచింది. ఈ ఘటన బొంతపల్లి పారిశ్రామిక వాడలో జరిగింది.

ఆరూరి రమేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు



పర్వతగిరి , నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): పర్వతగిరిలో నవంబర్ 7న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దీపావళి సందర్భంగా ఉమ్మడి వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా ప్రకటనలో దీపావళి చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటా దీపాల కాంతుల్లా వెలుగులు నిండాలని రమేష్ ఆకాంక్షించారు. దీపావళి పండుగ నరకాసుర వధతో ప్రారంభమైందని తెలిపారు. తెలంగాణలో చీకట్లు తొలగి అభివృద్ధి మళ్లీ వెల్లివిరియాలని కోరుకున్నారు. దీపాల వెలుగులు అజ్ఞానాంధకారాన్ని తొలగించి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాలని రమేష్ అన్నారు. బంగారు తెలంగాణ సాధనకు ప్రజలు నూతనోత్సాహంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా పేల్చేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. కార్తీక మాసంలో నిర్వహించే పూజలు ఫలించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి పండుగ సందేశంలో ప్రధానంగా నిలిచాయి. దీపావళి వెలుగులు ఇళ్లకే పరిమితం కాకుండా తెలంగాణ అంతటా చీకట్లను తొలగించాలని రమేష్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అజ్ఞానం తొలగి చైతన్యం పెరగడం ద్వారా బంగారు తెలంగాణ లక్ష్యానికి ప్రజలు ముందుకు సాగాలని కోరారు.

బ్లూకోల్ట్ సిబ్బంది కాపాడారు



హసన్ పర్తి నవంబర్7 వరంగల్‌లో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని బ్లూకోల్ట్ సిబ్బంది కాపాడారు. నవంబర్ 7న కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై, శుక్రవారం సాయంత్రం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. చాలాసేపటికీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన అతని భార్య 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. కేయూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సై శ్రావణి వెంటనే బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్ కుమార్‌లను అప్రమత్తం చేశారు. మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా ఆ వ్యక్తి చింతగట్టు గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ ప్రాంతంలో ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. అక్కడికి చేరుకున్న వీరాస్వామి, తరుణ్ కుమార్ రైల్వే ట్రాక్‌పై నిలబడి ఆత్మహత్యకు యత్నిస్తున్న వ్యక్తిని గుర్తించి, అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణాపాయం నుంచి బయటకు తీసుకొచ్చారు. పోలీసులు ఆ వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎన్.

శ్వేత అభినందించి, నగదు బహుమతులు అందజేశారు. ప్రజల ప్రాణాలు, భద్రతకు ప్రాధాన్యమిస్తూ అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేసే పోలీసు సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఎన్. శ్వేత తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీ రాయల ప్రభాకర్ రావు, కేయూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

ఖానాపురం, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):



ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డలో నవంబర్ 7న ఇద్దరు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలిపారు. పెద్దమ్మగడ్డకు చెందిన కొత్తూరి కవితరవి, గానిపాక రాధామల్లయ్యలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులు నిర్మాణ స్థలాల్లో భూమిపూజ నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని శాఖమూరి హరిబాబు, ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యమని, ఇందుకు ఆయన సహాయ సహకారం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ చైర్మన్ ఎడ్ల బిక్షంరెడ్డి, సొసైటీ పర్సన్ దేవినేని వేణుగోపాల్‌రావు, వార్డు సభ్యుడు చలిగంటి మల్లికార్జున్, నాయకులు పల్నాటి శ్రీను, కందుల సాంబయ్య, తోటకూరి రాజు, త్రిపురనేని కోటయ్య పాల్గొన్నారు. మల్లోజు బ్రహ్మచారి, కొత్తూరు కృష్ణమూర్తి, కందిక రాంబాబు, చిందం రవి, మైల యాకాముం, కొయల అనిల్, నగేష్, సాంబరాజు, అడెపు శ్రీను, అర్చకుడు పర్వతపు ఆచారి తదితరులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

తొర్రూరులో అభివృద్ధి పనులు ప్రారంభం

తొర్రూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో నవంబర్ 7న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షల సాధారణ నిధులతో పనులు చేపట్టనున్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించనున్నారు. పనులు పూర్తయితే రహదారులు, మురుగునీటి పారుదల సమస్యలు తగ్గి రాకపోకలకు సౌకర్యం మెరుగుపడనుంది. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని యశస్విని రెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వార్డుల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి



చేయాలని సూచించారు. తొర్రూరు పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కోసం దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై కార్యక్రమం

హసన్ పర్తి నవంబర్7 (వుదయం ప్రతినిధి): హసన్ పర్తిలో నవంబర్ 7న బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరిగింది. తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగ తులసి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని పాఠశాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ షేర్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం సాగింది. షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి నాగ తులసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆరోగ్యంపై వాటి ప్రభావం, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని నాగ తులసి సూచించారు. బాలల రక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రిన్సిపాల్ కోరారు. బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని



ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ప్రచార కార్యక్రమం 100 రోజుల బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాల దుష్పరిణామాలు, వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యతపై వివరాలు అందించారు. కార్యక్రమంలో మహిళా సాధికారికత ప్రతినిధులు కళ్యాణి, స్వర్ణలత, జమున, చామంతి పాల్గొన్నారు. బాల్య వివాహాలను గుర్తించి అధికారులకు తెలియజేయడం, బాలల రక్షణకు శాఖల సమన్వయాన్ని బలోపేతం చేయడం కార్యక్రమంలో ప్రధానంగా ప్రస్తావించారు. కార్యక్రమానికి సుమారు 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంచుతూ, బాలికల ఆరోగ్యం మరియు బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విద్యార్థులతో నిర్వాహకులు పంచుకున్నారు.

కలెక్టర్ హెచ్చరికల మధ్య ఆకేరు వాగులో ఇసుక తవ్వకాలు

పర్వతగిరి, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ పరివాహక ప్రాంతంలోని ఆకేరు వాగులో ఇసుక తవ్వకాలు అడ్డూఅదుపు లేకుండా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న తవ్వకాలతో వాగు సహజ స్వరూపం మారిపోతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నవంబర్ 5న ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో అక్రమ గ్రావెల్, మట్టి తవ్వకాలు, అనధికార రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, వై.వి. గణేష్, గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకుడు రవి శంకర్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు చెందిన నరేష్, శివకుమార్ పాల్గొన్నారు.

అంతకుముందు పర్వతగిరి మండలంలో క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ తవ్వకాలు నిలిపివేయాలని హెచ్చరించినట్లు స్థానికులు చెబుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలున్నప్పటికీ స్థానిక మైనింగ్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల స్పష్టమైన ఆదేశాల తర్వాత కూడా క్షేత్రస్థాయిలో తవ్వకాలు కొనసాగుతున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్థులు అంటున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేస్తోంది. నీటి నిల్వలను పెంచేందుకు ఇళ్ల వద్ద, పొలాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని ప్రభుత్వం సూచిస్తోంది. అదే సమయంలో ఆకేరు వాగులో ఇసుకను భారీగా తవ్వుతున్నా స్థానిక యంత్రాంగం పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు.

నవంబర్ 5న అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ఇసుక దందాకు పాల్పడుతున్న బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి, ఎస్ఐ పెగడ రాజ్‌కుమార్ అనుమతులు లేకుండా ఇసుక రవాణా లేదా మొరం తవ్వకాలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

భూగర్భజల ముప్పు

ఇష్టారాజ్యపు తవ్వకాలతో పరిసర గ్రామాల వ్యవసాయ బావులు, బోర్లలో భూగర్భజల మట్టాలు గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. స్థానిక రైతులు, ప్రజలు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామాల మీదుగా బస్సు

పర్వతగిరి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):



దీపావళి తర్వాత హనుమకొండ నుంచి అన్నారం షరీఫ్‌కు రోళ్లకల్, నారాయణపురం గ్రామాల మీదుగా అదనపు ఆర్టీసీ బస్సు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ ధరం సింగ్ హామీ ఇచ్చారు. నవంబర్ 7న జరిగిన ఈ పరిణామం ఆ మార్గంలోని ప్రయాణికులకు సంబంధించినది. రోళ్లకల్ సర్పంచ్ లునవత్ దేవి-మంగ్య నాయక్, డిపో ఏడీసీ షెడ్యూల్ వెంకట్ రెడ్డితో కలిసి హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ధరం సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోళ్లకల్, నారాయణపురం మీదుగా అన్నారం షరీఫ్‌కు మరో బస్సు నడపాలని వారు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం హనుమకొండ నుంచి అన్నారం షరీఫ్‌కు నాలుగు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని సర్పంచ్ వివరించారు. వాటిలో మరో బస్సును గ్రామాల మీదుగా మళ్లించాలని కోరారు. రోళ్లకల్, నారాయణపురం గ్రామాల ప్రజలు, అన్నారం షరీఫ్‌కు వెళ్లే భక్తులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తారని వారు డిపో మేనేజర్‌కు తెలిపారు. అదనపు సర్వీసు అందుబాటులోకి వస్తే ఆయా ప్రయాణికుల ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు. ప్రయాణికుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రూట్ మ్యాప్ తెప్పించి పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ధరం సింగ్ తెలిపారు. మార్గంలో అదనపు బస్సు నడిపే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

కొత్తగూడలో సీతక్క పథకాల ప్రారంభం

బుగ్గ లక్ష్మి ఇంట్లో దీపావళి వేడుకలు ప్రారంభం



కొత్తగూడఅక్టోబర్ 07(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో తొలిసారిగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు బుగ్గ లక్ష్మి ఇంట్లో నిర్వహించారు. తెలంగాణలో అర్హులైన నిరుపేదలకు రెండు పడకగదుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని మంత్రి ప్రస్తావించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా సొంత ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం కొత్త లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ మంజూరు అనుమతి పత్రాలను అందజేశారు. మంత్రి గిరిజన ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, డైట్ మెనూ అందిస్తూ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అధిక నిధులు, ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో ఆరుతడి పంటలు, వాణిజ్య పంటల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పండించిన పంటల కొనుగోలు, ఎగుమతుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు వేదికలో ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ చేశారు. పేద కుటుంబాల ఆడపడుచుల వివాహ ఖర్చుల కోసం మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మహిళలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని సీతక్క అన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ గంగారంలో జరిగిన సంపూర్ణత సమాన్ సమారోహ్ కార్యక్రమంలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, అగ్రికల్చర్, సోషల్ డెవలప్‌మెంట్ అంశాల్లో ఆరు సూచికలపై 24 25 ఆర్థిక సంవత్సరానికి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ కృషికి సంబంధించిన 24 మంది ఉద్యోగులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లను అవార్డులతో సన్మానించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పురుషోత్తం, సంక్షేమ అధికారి శిరీష, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి దేశీ రామ్ నాయక్, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతుల కోసం అగ్రి స్టాక్ అమలు

జిల్లాలో 72.26 శాతం నమోదు



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 07 (వుదయం జిల్లా ప్రతినిధి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అగ్రి స్టాక్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. నవంబర్ 07న ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగమైన ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. రైతులకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడమే అగ్రి స్టాక్ లక్ష్యమని రాహుల్ శర్మ తెలిపారు. ఈ వ్యవస్థ ప్రతి రైతుకు ప్రత్యేక ఫార్మర్ ఐడీ కేటాయించి భూ రికార్డులు, పంటల సాగు వివరాలు, పశుసంపద, ప్రభుత్వ పథకాల లబ్ధిని అనుసంధానిస్తుంది. అర్హులైన రైతులను గుర్తించడం, సంక్షేమ పథకాలను త్వరగా అందించడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం తగ్గుతుందని చెప్పారు. తక్కువ వడ్డీ రుణాలు, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు, స్థానిక వ్యవసాయ సమాచారం, మార్కెట్ సదుపాయాలను రైతులకు అందుబాటులోకి తేవడంలో అగ్రి స్టాక్ సహాయపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు రిజిస్ట్రీ, పంట సాగు రిజిస్ట్రీ, జియో రిఫరెన్స్డ్ గ్రాడెడ్ మ్యాప్ రిజిస్ట్రీ అనే మూడు ప్రధాన విభాగాలు ఉంటాయని వివరించారు. రైతు రిజిస్ట్రీలో వ్యక్తిగత వివరాలు, ఫార్మర్ ఐడీ, భూ రికార్డులు, పథకాల లబ్ధి నమోదు చేస్తారు. మొబైల్ ఆధారిత డిజిటల్ పంట సర్వేతో ప్రతి సీజన్‌లో సాగు వివరాలను పంట రిజిస్ట్రీలో పొందుపరుస్తారు.

మహాదేవపూర్ నేతల ఫిర్యాదు

నవంబర్ 7న గాంధీభవన్‌లో అధ్యక్షుడికి లిఖిత ఫిర్యాదు



మహాదేవపూర్: నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):

మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే పరిణామాలపై మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు నవంబర్ 7న అభ్యంతరం తెలిపారు. నాయకులు గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. పెద్దపల్లిలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ సర్పంచ్ కొండ రాజమ్మకు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్పంచ్‌తోపాటు ఆ పార్టీ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మహాదేవపూర్ మండల పర్యటనకు వచ్చిన సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులకు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిని కలసి విందులో పాల్గొన్నారని నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించినట్లేనని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్ముకుని జీవితాలను పార్టీకి అంకితం చేసిన నాయకులపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అనుచిత ప్రచారాన్ని పార్టీ నాయకత్వం అధికారికంగా ఖండించాలని కోరారు. దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు కాంగ్రెస్ కోసం చేసిన త్యాగాలను గుర్తుచేసిన నాయకులు, ఆయన కుటుంబ గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులతో కొనసాగుతున్న సంబంధాలపై సమగ్ర విచారణ జరపాలని, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచన

తొర్రూరు గురుకుల పాఠశాలలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్–2026 కార్యక్రమం నిర్వహణ



తొర్రూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): తొర్రూరులో నవంబర్ 7న నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ సూచించారు. మేరా భారత్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ -2026 కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. మై భారత్ జిల్లా యువజన విభాగం సమన్వయకర్త బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూస అశోక్ మాట్లాడారు. డ్రగ్‌ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తు, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ జీవిత లక్ష్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అశోక్ సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ఖాదర్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్ విజయరత్నమాల తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై మడిపల్లి కమిటీ చర్య

ఇబ్బందులపై 1098కు వెంటనే ఫోన్ చేయాలి



తొర్రూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): మడిపల్లి గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టాలని సర్పంచ్ నలుగురి రామలింగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.కె. గౌసియా పిలుపునిచ్చారు. నవంబర్ 7న మడిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. బాల్య వివాహాలను ఎవరూ ప్రోత్సహించకూడదని సమావేశంలో వారు స్పష్టం చేశారు. బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తుకు ఆటంకంగా మారుతాయని రామలింగం, గౌసియా పేర్కొన్నారు. ఈ ఆచారాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

కిశోర బాలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో బాలల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని నిర్వాహకులు కోరారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత, హెడ్ కానిస్టేబుల్ బి.కృష్ణ, ఉపాధ్యాయుడు సోమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు అరుణమ్మ, ఉదయ్ శ్రీ, సరిత, పాఠశాల చైర్మన్ మంజుల, ఆయా సమ్మక్క, ఆశా వర్కర్లు ఉపేంద్ర, ఉమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్రం తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

తొర్రూరులో ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



తొర్రూరు నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): తొర్రూరులో ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని సీపీఐ కోరింది. తెలంగాణను కరువు ప్రాంతంగా ప్రకటించి, కేంద్రం నుంచి తక్షణ సహాయం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి డిమాండ్ చేశారు. తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో యువరైతు రాపాక శ్రీనివాసచారి అప్పు తెచ్చి సాగు చేసిన పంట బోర్లు ఎండిపోవడం, వర్షాలు లేకపోవడంతో దెబ్బతింది. వెలికట్టలో సుమారు 5 ఎకరాల వరి పంట ఎండిపోయిందని సీపీఐ తెలిపింది. తొర్రూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదైందని, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 365కుపైగా మండలాలు తీవ్ర వర్షాభావం, కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని విజయ సారధి పేర్కొన్నారు. తెలంగాణ కరువు నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని విజయ సారధి కోరారు. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని ఆయన అన్నారు. కరువు ప్రభావిత రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు తక్షణ సహాయం అవసరమని వివరించారు. జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి రూ. 20,000 కోట్ల ప్రత్యేక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. కేంద్ర విపత్తు నిర్వహణ బృందాలను కరువు ప్రభావిత జిల్లాలకు పంపి పంట నష్టం, తాగునీటి కొరతపై క్షేత్రస్థాయి పరిశీలన చేయించాలని కోరింది. ఎండిపోయిన వరి, పత్తి తదితర పంటలకు పరిహారం అందించాలని పార్టీ సూచించింది. ప్రతి ఎకరానికి కనీసం రూ. 30,000 చొప్పున రైతుల ఖాతాల్లో నేరుగా నష్టపరిహారం జమ చేయాలని విజయ సారధి కోరారు. ఉపాధి హామీ పథకం పనిదినాలను 150 రోజులకు పెంచాలని, కరువు ప్రాంతాల రైతుల పంట రుణాలను పునర్వ్యవస్థీకరించి ఈ ఏడాది వడ్డీ మినహాయించాలని డిమాండ్ చేశారు. సాగునీటి పంపింగ్‌కు ఉచిత విద్యుత్ అందించేందుకు అవసరమైన అదనపు గ్రిడ్ సహాయాన్ని కేంద్రం ఇవ్వాలని సీపీఐ కోరింది. తెలంగాణ పట్ల కేంద్రం సవతి తల్లి వైఖరి అవలంబిస్తోందని విజయ సారధి విమర్శించారు. కరువు ప్రభావిత రైతులను ఆదుకోవడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్రం వెంటనే స్పందించకపోతే తెలంగాణవ్యాప్తంగా రైతాంగం తరపున భారీ ఆందోళనలు చేపడతామని విజయ సారధి హెచ్చరించారు. ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, ఏఐవైఎఫ్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

లింగయ్య కుటుంబ పరామర్శ



భూపాలపల్లి నవంబర్ 7 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లిలో నవంబర్ 7న కాంగ్రెస్ నాయకులు దాసరపు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన లింగయ్య చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. మృతుడు లింగయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్, దళిత రత్న దబ్బేట రమేష్ పాల్గొన్నారు. టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి పుల్యాల గాంధీ కూడా హాజరయ్యారు.

అన్నారం పల్లవి స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

నవంబర్ 7న విద్యార్థుల ఉత్సాహపు పాల్గొనడం



పర్వతగిరి , నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్‌లో నవంబర్ 7న ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. పాత పద్ధతులకు స్వస్తి పలుకుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యమిచ్చే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి మాట్లాడుతూ దీపావళి కేవలం దీపాలు వెలిగించే పండుగ కాదన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ఇది ప్రతీక అని వివరించారు. ఇళ్లతో పాటు ఆలోచనల్లోనూ మంచి వెలుగులు నింపుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను పండుగలు గుర్తుచేస్తాయని రాచకొండ అశోక్ చారి పేర్కొన్నారు.

చదువుతో పాటు పండుగల వెనుక ఉన్న సందేశం, ఆచారాలను అర్థం చేసుకోవడం అవసరమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పర్యావరణ పరిరక్షణ, ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని దీపావళిని బాధ్యతాయుతంగా జరుపుకోవాలని విద్యార్థులకు సూచించింది. విద్యార్థులు పండుగ విశేషాలను ఆసక్తిగా తెలుసుకుని వేడుకల్లో పాల్గొన్నారు.

చిన్నారులతో కావ్య, శ్రీహరి వేడుకలు

మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులతో కనకదుర్గ కాలనీ నివాసంలో వేడుక



హనుమకొండ, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): నవంబర్ 7న హనుమకొండలో మానసిక దివ్యాంగ చిన్నారులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి దీపావళి వేడుకలు నిర్వహించారు. కనకదుర్గ కాలనీలోని తమ నివాసంలో మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులతో కలిసి వారు పండుగను జరుపుకున్నారు. పండుగ సందర్భంగా చిన్నారులు కడియం కావ్య, కడియం శ్రీహరిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో గడిపిన ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు వారిని ఆప్యాయంగా పలకరించారు. కడియం కావ్య, కడియం శ్రీహరి స్వయంగా చిన్నారులకు స్వీట్లు తినిపించారు. అనంతరం వారిని దీపావళి శుభాకాంక్షలతో అభినందించారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులతో కలిసి పండుగ జరుపుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఇద్దరూ తెలిపారు. హనుమకొండలోని కనకదుర్గ కాలనీ నివాసం ఈ కార్యక్రమానికి వేదికైంది. మానసిక దివ్యాంగ చిన్నారుల మధ్య ప్రజాప్రతినిధులు పండుగను జరుపుకోవడంతో కార్యక్రమం ఆప్యాయతను పంచింది.

కలెక్టర్ ఎలెవన్‌పై ఎస్పీ ఎలెవన్‌కు ఘన విజయం



నల్గొండ జిల్లా నవంబర్ 07 వుదయం ప్రతినిధి

నల్గొండలో కలెక్టర్ ఎలెవన్‌పై 118 పరుగుల తేడాతో ఎస్పీ ఎలెవన్ విజయం సాధించింది. విద్యార్థులు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. నవంబర్ 07న నల్గొండ పట్టణ కేంద్రంలో ఈ పోటీ జరిగింది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచే ఉద్దేశంతో మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్, ఎస్పీ ఎలెవన్ జట్ల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ మ్యాచ్‌ను ప్రారంభించారు. సమయాన్ని సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాలో వృథా చేయకుండా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు చెప్పారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ అలవడతాయని బి. చంద్రశేఖర్ అన్నారు.

ఉత్కంఠభరితంగా సాగిన పోరులో కలెక్టర్ ఎలెవన్ 107 పరుగులు చేసింది. ఎస్పీ ఎలెవన్ 118 పరుగులతో గెలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇరుగు రవిని బెస్ట్ బౌలర్‌గా, శ్రీరాములును బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, హరిబాబును మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు. విజేతలకు కలెక్టర్ ట్రోఫీలు అందజేసి అభినందించారు. మ్యాచ్ ఫలితంతో పాటు విద్యార్థులకు క్రీడలు, డిజిటల్ వినియోగంపై కలెక్టర్ ఇచ్చిన సూచనలు కార్యక్రమంలో ప్రధానంగా నిలిచాయి. ఎస్పీఐ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను కూడా బి. చంద్రశేఖర్, శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు రూ.1.80 లక్షలు ఖర్చయ్యాయి.

ఉపాధ్యాయులకు యాప్ శిక్షణ

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒకరోజు శిక్షణ



దమ్మపేట నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు నవంబర్ 7న ఒకరోజు మండల స్థాయి శిక్షణ నిర్వహించారు. తెలంగాణ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఈ యాప్ ద్వారా మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల పరిధిలో 4 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ చిన్నారులను గుర్తించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ జగపతయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి, వైకల్యాలను ప్రాథమికంగా గుర్తించాలని సూచించారు. ప్రత్యేక శిక్షణ, సహకారం అందించడం ద్వారా దివ్యాంగ విద్యార్థులు సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యా రంగంలో రాణించేలా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు కోట రవికుమార్, కే. పద్మ, కనకదుర్గ దివ్యాంగత్వంపై అవగాహన కల్పించారు. ప్రశస్త యాప్ వినియోగం, విద్యార్థుల గుర్తింపు, స్క్రీనింగ్ ప్రక్రియపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇడికూడలో స్వామి బెదిరింపు కలకలం



చందూరు, నవంబర్ 7 (వుదయం):

చందూరు మండలం ఇడికూడ గ్రామంలో శనివారం డబ్బుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. బంగారుగడ్డకు చెందిన బోయపల్లి స్వామి, పాల్వాయి శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఇంటి వద్ద పురుగుల మందు డబ్బాతో కనిపించి, తనకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్‌చల్ చేశాడు. శనివారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య ఈ ఘటన జరిగినట్లు సమాచారం. పాల్వాయి శ్రవణ్‌రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్వామి ఆరోపణలను ఖండించారు. స్వామి తీసుకున్న అసలు అప్పు రూ.65 లక్షలు మాత్రమేనని, ఐదు రూపాయల వడ్డీతో కలిపి ఇప్పటికే విడతలుగా రూ.85 లక్షల నగదు చెల్లించామని తెలిపారు. మొదటి విడతగా రూ.45 లక్షలు, రెండో విడతగా రూ.23 లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. నగదుతోపాటు నాలుగు ఎకరాల విలువైన భూమిని కూడా స్వామి పేరుతో రిజిస్ట్రేషన్ చేసినట్లు శ్రవణ్‌రెడ్డి వెల్లడించారు. నగదు, భూమి కలిపి ఇప్పటివరకు రూ.2 కోట్ల రూ.35 లక్షల విలువైన చెల్లింపులు పూర్తయ్యాయని ఆధారాలతో వివరించారు. ఈ వ్యవహారంపై సుమారు 15 రోజుల క్రితమే చందూరు మాజీ సర్పంచ్ సమక్షంలో పెద్దమనుషుల మధ్య సెటిల్‌మెంట్ జరిగిందని శ్రవణ్‌రెడ్డి వద్ద పనిచేస్తున్న శ్రీనివాసులు తెలిపారు.

అయినప్పటికీ స్వామి ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని శ్రవణ్‌రెడ్డి ఆరోపించారు. రాజకీయ కక్షతో స్వామితో ఇలాంటి నాటకాలు ఆడిస్తున్నారని శ్రవణ్‌రెడ్డి మండిపడ్డారు.

అవుసులపల్లిలో 90 మంది పోలీసుల తనిఖీల్లో 75 వాహనాలు స్వాధీనం

- 90 మంది సిబ్బందితో తనిఖీలు
- 75 వాహనాలు స్వాధీనం
- జూబితో ఇళ్లు, పరిసరాల్లో పరిశీలన
- ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో పాత నేరస్థుల గుర్తింపు



మెదక్, నవంబర్ 08 (వుదయం తినిధి): మెదక్, నవంబర్ 08: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుసులపల్లిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో 90 మంది సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు, రెండు బొలేరోలు, నాలుగు ఆటోలు కలిపి 75 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లు, పరిసరాల్లో పరిశీలన నిర్వహించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ దూరంతో సంబంధం లేకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. మైనర్ బాలిక అంగీకరించినా ఆమెతో సంబంధం పెట్టుకోవడం పోక్సో చట్టం ప్రకారం నేరమేనని, కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు కాల్ చేయాలని, సేవలను దుర్వినియోగం చేయవద్దని అదనపు ఎస్పీ సూచించారు. నేరాల నియంత్రణలో ప్రజలు సహకరించాలని కోరారు. తనిఖీల్లో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అవుసులపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో పోలీసు బృందం 75 వాహనాలను స్వాధీనం చేసుకుంది.

వేసవి నీటి ఇబ్బందులు రాకుండా చేతిపంపునకు మోటారు బిగింపు

- ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు
- చేతిపంపునకు మోటారు బిగించాలని విజ్ఞప్తి
- క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులకు అభ్యర్థన
- ఎల్‌నినోతో భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం
- ఖానాపూర్ చేతిపంపునకు సింగిల్ ఫేజ్ మోటారు



కోహీర్, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): కోహీర్ మండలం ఖానాపూర్ గ్రామస్తులు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. నవంబర్ 7న గ్రామస్తులు ఈ విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో భూగర్భ జలాలు తగ్గి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో నీరు సరిపడా ఉన్నప్పటికీ వేసవిలో పరిస్థితి మారవచ్చని చెబుతున్నారు. మహిళా నైపుణ్య భవనం వద్ద ఉన్న చేతిపంపునకు సింగిల్ ఫేజ్ మోటారు బిగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. మోటారు అమర్చితే అవసరమైన సమయంలో నీటిని సులభంగా వినియోగించుకోవచ్చని పేర్కొంటున్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేతిపంపులకు ఇప్పటి నుంచే మోటార్లు బిగించి నీటి సరఫరా సౌకర్యాన్ని మెరుగుపరచాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు నీటి కోసం ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ నీటి వసతులు సిద్ధం చేయాలని కోరుతున్నారు. గ్రామంలోని నీటి వనరులను సక్రమంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. నీటి సమస్య ఏర్పడిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తం కావడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మోటారు బిగింపునకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ముందస్తు చర్యలతో రానున్న నీటి కొరతను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మహిళా నైపుణ్య భవనం వద్ద ఉన్న చేతిపంపును వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఖానాపూర్ గ్రామస్తులు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నారు.

మెథడిస్ట్ చర్చిలో నవంబర్ 8న సంవత్సరాది కృతజ్ఞతల పండుగ నిర్వహణ

- సాయంత్రం 6 గంటలకు పండుగ నిర్వహణ.
- మెథడిస్ట్ చర్చిలో కృతజ్ఞతల పండుగ నిర్వహణ.



కోహీర్, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో నవంబర్ 8 ఆదివారం సాయంత్రం 6 గంటలకు సంవత్సరాది కృతజ్ఞతల పండుగ నిర్వహించనున్నారు. క్రైస్తవ సంఘం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. దేవుని కృపతో మరో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడమే పండుగ ఉద్దేశమని సంఘం కార్యదర్శి రెవరెండ్ పాస్టర్ రాకేష్ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన, కృతజ్ఞతా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన క్రైస్తవులతో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న క్రైస్తవులు కుటుంబ సమేతంగా హాజరై దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలని పాస్టర్ రాకేష్, చర్చి సంఘస్తులు కోరారు. పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జన్నారంలో 16వ విడత పనుల సామాజిక తనిఖీలో నిర్లక్ష్యానికి జరిమానా

- 347 పనుల తనిఖీ; నిర్లక్ష్యానికి రూ. 12,500 జరిమానా విధించారు.



జన్నారం,నవంబర్7(వుదయం విలేకరి)

జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నవంబర్ 7న ఉపాధి హామీ పథకంలోని 16వ విడత పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. అధికారులు తనిఖీ వివరాలను వెల్లడించారు. 16వ విడతలో మొత్తం 347 ఉపాధి పనులకు వేతనాలపై రూ. 5.59 కోట్లు, సామగ్రిపై రూ. 35 లక్షలు ఖర్చయినట్లు తెలిపారు. పెన్షన్లను కూడా తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ పనుల్లో పంచాయతీరాజ్ విభాగానికి చెందినవి 132 ఉన్నాయి. వాటికి వేతనాల కింద రూ. 39 వేలు, సామగ్రి కోసం రూ. 7.38 కోట్లు ఖర్చయినట్లు అధికారులు వివరించారు. అటవీ విభాగం పనులు ఆరు ఉన్నాయి. వాటి వేతనాల వ్యయం రూ. 2.87 లక్షలు కాగా, సామగ్రి ఖర్చు రూ. 1.90 లక్షలుగా వెల్లడించారు. రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు హెచ్చరించారు. నిర్లక్ష్యం వహించిన వారికి రూ. 12,500 జరిమానా విధించారు. ఆడిట్ సందర్భంగా డీఆర్‌డీవో కిషన్ ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పించాలని ఆదేశించారు. ప్రతి పని ప్రదేశంలో విబి జిరాంజీ కింద నేమ్‌బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కిషన్ సూచించారు. ఎలినినో ప్రభావాన్ని తట్టుకునేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతుకు పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట నిర్మించాలని తెలిపారు. ప్రజావేదికలో అధికారులు, తనిఖీ బృందం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర పోరాటంతో బీసీల హక్కుల సాధనకు కృష్ణ యాదవ్ పుస్తకావిష్కరణ

రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు ఐక్యంగా నిలిచి, బహుజనులతోపాటు అగ్రవర్ణ పేదలను కలుపుకొని రాజకీయ విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.



నారాయణపేట టౌన్ నవంబర్ 7(వుదయం ప్రతినిధి) నారాయణపేటలో బీసీల హక్కుల కోసం అక్షర పోరాటం చేయాలనే లక్ష్యంతో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ రచించిన పుస్తకాన్ని నవంబర్ 7న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో బీసీలు సుమారు 60 శాతం జనాభా ఉన్నప్పటికీ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితికి ఐక్యత లేకపోవడమే ప్రధాన కారణమని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గవినోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నేళ్లు గడిచినా కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరమని, బీసీల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ఇది ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో కులాలవారీగా వివరాలు సేకరించకుండా ఓబీసీకి ఒకే కాలమ్ ఏర్పాటు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఆ విధానాన్ని వెంటనే మార్చి ప్రతి బీసీ కులానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి కులాలవారీగా జనాభా లెక్కలు సేకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశాలు, చర్చలు, ఉద్యమాలతోనే రాజ్యాధికారం సాధ్యం కాదని శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీలు తమ ఓటును ఐక్యంగా వినియోగించుకొని రాజకీయ అధికారాన్ని సాధించినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

కరువు పంట నష్టానికి పరిహారం ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు

- ఎకరాకు 25 వేల పరిహారం జమ చేయాలని కోరారు
- బ్యాంకు రుణాలు రీ షెడ్యూల్ చేసి పంట రుణాలు ఇవ్వాలి



ఉట్నూర్ నవంబర్ 7(వుదయం ప్రతినిధి) ఉట్నూర్‌లో నవంబర్ 7న సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా రైతుల పంట నష్టపరిహారంపై ప్రకటన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కొడంగల్‌లో జరుగుతున్న రైతు మేళ సమావేశాల్లో తెలంగాణ రైతులు కరువుతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఊట్నూర్ మండలం బిజ్వార్‌లో ఎండిపోయిన వరి పంటను హెచ్. నర్సింహా శనివారం పరిశీలించారు. భూగర్భ జలాలు తగ్గడంతో బోరు బావుల కింద పంటలు ఎండిపోయాయని చెప్పారు. ఎకరాకు 25 వేల పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

ఆశా కార్యకర్తలు డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం

- > డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె
- > నెలకు రూ.18,000 కనీస వేతనం, ఉద్యోగ భద్రత డిమాండ్



నారాయణపేట టౌన్ నవంబర్ 7(వుదయం ప్రతినిధి) నారాయణపేటలో తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర యూనియన్ సమన్వయ సాధన కమిటీ డిసెంబర్ 15, 2026 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమైంది. ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని ప్రకటించి, నవంబర్ 7న నోటీసు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 27,130 మంది ఆశా కార్యకర్తలు గత 20 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని యూనియన్ నాయకులు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలతోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో వారు కీలకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలోనూ ఆశా కార్యకర్తలు ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించారని నాయకులు గుర్తుచేశారు. అయినా ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం అందుతున్న పారితోషికం సరిపోవడం లేదని, గత ఐదేళ్లుగా అందులో పెరుగుదల లేదని యూనియన్ పేర్కొంది. నెలకు రూ.18,000 కనీస వేతనాన్ని స్థిర వేతనంగా చెల్లించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కమిటీ కోరింది. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.9,750 పారితోషికాన్ని పెంచాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం సమస్యలపై సానుకూలంగా స్పందించి డిమాండ్లను పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి సమ్మె తప్పదని యూనియన్ స్పష్టం చేసింది. 25 పేజీల డిమాండ్లతో కూడిన నోటీసును కలెక్టర్ కార్యాలయంలో శనివారం అందజేసింది. నోటీసు అందజేసిన వారిలో డి.నాగమ్మ, పి.జయసుధ, సుజాత, వి.అరుణ, అంజమ్మ ఉన్నారు.

వినతులపై క్షేత్రస్థాయి విచారణ జరపాలని మంత్రి జూపల్లి ఆదేశం

- > కోడేరు మండలంలో 395 వినతులు; 210 ఇంకా పరిష్కార దశలో



నాగర్ కర్నూల్, నవంబర్ 07(వుదయం బ్యూరో): నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలో నవంబర్ 7న మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం, వినతులను ఒక శాఖ నుంచి మరో శాఖకు పంపి దాటవేయడం సహించబోమని మంత్రి హెచ్చరించారు. విచారణ లేకుండానే పరిష్కరించినట్లు చూపడం, పరిష్కారంలో జాప్యం చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, కోడేరు తహసీల్దార్ పనితీరుపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని అధికారులను ప్రశ్నించారు. కోడేరు మండలంలో మొత్తం 395 ప్రజా వినతులు అందినట్లు సమీక్షలో తేలింది. పంచాయతీరాజ్ శాఖకు 116, రెవెన్యూ శాఖకు 62, నీటిపారుదల శాఖకు 29, గృహ నిర్మాణ శాఖకు 21 వినతులు వచ్చాయి. ఇతర శాఖలకు 85 వినతులు అందాయి. వాటిలో 210 వినతులు ఇంకా విచారణ, పరిష్కార దశలో ఉన్నాయి. రెవెన్యూ శాఖలో 25, పంచాయతీరాజ్ శాఖలో 73, ఇతర శాఖల్లో 45 వినతులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడైంది. భూ సమస్యలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, పరిష్కారానికి పట్టే సమయం, పెండింగ్‌కు కారణాలను నమోదు చేయాలని ఆదేశించారు.

అహ్మద్ అలీకి నిమ్స్‌లో ఉచిత వైద్యం

- అహ్మద్ అలీకి నిమ్స్‌లో ఉచిత వైద్యం అందేలా ఎమ్మెల్యే చర్యలు



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి) హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న అహ్మద్ అలీకి సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. కాగజ్‌నగర్ పట్టణం సర్ సిల్క్ ప్రాంతానికి చెందిన అలీ మెదడులో రక్తం గడ్డకట్టడంతో తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో అలీని [illegible] లో అలీని పరామర్శించిన ఎమ్మెల్యే, [illegible]గా మెరుగైన వైద్యం అందిస్తామని [illegible]ప్పారు. ఎమర్జెన్సీ వైద్యురాలు డా. [illegible]ద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే



ఆటో డ్రైవర్ పై హత్యాయత్నం

కరీంనగర్ వసతి గృహాల్లో కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మిక తనిఖీలు

- > అసంపూర్తి భవనం పూర్తిచేయాలని కలెక్టర్ సూచన
- > శిశు గృహ భవనం పూర్తికి ఆదేశం



కరీంనగర్, నవంబర్ 07: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా నవంబర్ 7న కరీంనగర్‌లోని కార్ఖానాగడ్డ ప్రభుత్వ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు మెరుగైన వసతి, సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కలెక్టర్ వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వసతి గృహంలో సమస్యలు, సౌకర్యాల కల్పనలో ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అసౌకర్యాలు లేకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గీజర్‌తోపాటు ఇతర అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తెస్తామని చిత్రా మిశ్రా చెప్పారు. దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని వృద్ధులకు సూచించారు. ఆదివారం వారికి టపాసులు, స్వీట్లు అందిస్తామని పేర్కొన్నారు. క్రిస్టియన్ కాలనీలోని శిశు గృహాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. చిన్నారుల బాగోగులు, అందుతున్న సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనాథ చిన్నారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, వారు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. శిశు గృహానికి సంబంధించిన అసంపూర్తి భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని సౌకర్యాలతో భవనాన్ని అందుబాటులోకి తెచ్చి పూర్తిస్థాయి చైల్డ్ కేర్ సెంటర్‌గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

నల్లమల ఋషుల చెరువు ఎండిపోయి వన్యప్రాణులకు నీటి కష్టం

- > ఋషుల చెరువు ఎండిపోయి వన్యప్రాణులకు నీటి కొరత పెరిగింది



అచ్చంపేట, నవంబర్ 07:(వుదయం ప్రతినిధి) నాగర్‌కర్నూలు జిల్లా నల్లమల అడవుల్లోని ఋషుల చెరువు ఎండిపోవడంతో వన్యప్రాణుల నీటి కొరత తీవ్రంగా మారింది. అచ్చంపేట, నవంబర్ 07: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని ఈ సహజ చెరువు, ఏళ్లుగా పులులు, చిరుతలు, ఎలుగుబంట్లు, దుప్పులు, నెమళ్లు సహా వందలాది వన్యప్రాణులకు నీటి ఆధారంగా ఉంది. బల్మూరు మండల నల్లమలలో దట్టమైన అటవీ ప్రాంతం మధ్య ఉన్న ఋషుల చెరువుకు స్థానిక గిరిజనులు పూర్వం ఋషులు తపస్సు చేసిన ప్రదేశంగా పేరొచ్చిందని చెబుతున్నారు. చెరువులో చేపల వేట పూర్తిగా నిషేధించడంతో ఇది జీవవైవిధ్యానికి ముఖ్యమైన ఆవాసంగా మారింది. నల్లమలలోని అనేక వాగులు, వంకలు వేసవిలో ఎండిపోయినా ఋషుల చెరువు మాత్రం గతంలో నిండుగా ఉండేది. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆశించిన వర్షాలు లేకపోవడంతో చెరువు నీటిమట్టం క్రమంగా తగ్గి, మధ్యలో ఇసుక మేటలు, బురద మాత్రమే మిగిలాయి. నీటిమట్టం 80% తగ్గినట్లు స్థానిక సమాచారం చెబుతోంది. అచ్చంపేట మండలాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కరువు ప్రభావిత మండలంగా ప్రకటించింది. రైతులు పంట నష్టం సర్వే చేయించుకుంటుండగా, అదే కరువు అడవినీ వెంటాడుతోంది. ఋషుల చెరువు ఎండిపోవడం వల్ల నీటి కోసం వన్యప్రాణులు జనావాసాల వైపు వచ్చే ప్రమాదం ఉందని అటవీ శాఖ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలా జరిగితే మనిషిజంతు ఘర్షణ పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అడవిలోని నీటి వనరులు ఎండిపోవడం సార్లపల్లి చెంచుల జీవనంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. అడవే తమ జీవనాధారమని వారు చెబుతున్నారు. ఋషుల చెరువు పరిస్థితి ఎల్ నినో, వర్షాభావం, కరువు ప్రభావాలను నల్లమలపై స్పష్టంగా చూపిస్తోంది. వన్యప్రాణులకు తక్షణ నీటి సౌకర్యం కల్పించేందుకు అటవీ శాఖ సాసర్లు, కృత్రిమ నీటి తొట్టెల ద్వారా నీరు అందించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ప్రభుత్వం, అటవీ శాఖ వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

కేజీబీవీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

- కేజీబీవీలో విద్యార్థినుల కోసం ఆర్వో ప్లాంట్ ప్రారంభం



నర్సాపూర్, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): నవంబర్ 8న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. నర్సాపూర్ మండలం చిప్పలతుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని జానకంపేట తండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థినులకు శుద్ధి చేసిన తాగునీరు అందించడమే ప్లాంట్ ఏర్పాటు లక్ష్యం. ప్రారంభించిన అనంతరం ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులతో మాట్లాడారు.

తెల్లాపూర్ డివిజన్ ప్రజలకు మాజీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు



తెల్లాపూర్ వుదయం, తెల్లాపూర్ డివిజన్ ప్రజలకు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి నవంబర్ 7న దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కోటి కాంతులు నిండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందం, సుఖసంతోషాలు, సిరిసంపదలు తీసుకురావాలని ఆమె కోరుకున్నారు. తెల్లాపూర్ డివిజన్‌తో పాటు పటాన్‌చెరు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మల్లేపల్లి లలిత సోమిరెడ్డి ఆకాంక్షించారు.

దుబ్బాక మండలాలకు కరువు ప్రకటన డిమాండ్

